E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
అర్హత కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు
సంప్రదించండి.
9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 118 (కాంప్లిమెంటరీ కాపీ) 29-2 - 2024 పేజీలు : 14

Digital Edition



## సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

### హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు.. అరెస్ట్ వారెంట్‌తో..

హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగుతున్నాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు.ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు.హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉన్న హెచ్ఎండీఏ కార్యాలయంలో వివిధ జోన్‌లకు చెందిన ఫైళ్లను తనిఖీ చేశారు. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించి పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.ఒకవైపు విజిలెన్స్ సోదాలు కొనసాగుతుండగానే.. మరోవైపు హెచ్ఎండీఏపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. %నవీణా% వ్యవహారంపై సీఎం సీరియస్ అయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. విజిలెన్స్ విచారణతో నిగ్గు తేల్చాలని నిర్ణయం తీసుకున్న సీఎం.. సమీక్షలో దాడులపై ఆరా తీశారు.

# ఇంటర్ పరీక్షలు షురూ

## విద్యార్థులు తప్పనిసరిగా ఈ సూచనలు పాటించాలి

**తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఇవాళ్టి నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 19వ తేదీ వరకు జరగనున్న పరీక్షలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఇవాళ్టి నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 19వ తేదీ వరకు జరగనున్న పరీక్షలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కు కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ 4,78,718 మంది విద్యార్థులు, సెకండర్ ఇయర్ విద్యార్థులు 5,02,260 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

మిగతాది 2లో







### ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ మార్చి 13కి వాయిదా పడింది.

02

# తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన తేదీలు ఖరారు



మిగతాది 2లో

**తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యాయి.**

**రెండు జిల్లాల్లో జరిగే బహిరంగ సభల్లో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు.**

పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కషాయం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆ పార్టీ నేతలు ప్రచార పర్వానికి తెరలేపారు. మరోవైపు నియోజకవర్గాల వారిగా అభ్యర్థుల ఎంపికపై బీజేపీ అధిష్టానం దృష్టిసారించింది. తొలి విడత జాబితాను వచ్చేనెల మొదటి వారంలో విడుదల చేసేందుకు పార్టీ అధిష్టానం సిద్ధమవుతోంది. ఎన్నికల షెడ్యూల్ సమయం దగ్గర పడుతుండటంతో బీజేపీ అగ్రనేతలు తెలంగాణలో పర్యటనలకు రానున్నారు.

# కేటీఆర్ క్షమాపణ

## చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతాం



మిగతాది 2లో

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు.

# అప్పటివరకు

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను వదిలేదే లేదు- జగ్గారెడ్డి వార్నింగ్




02

ప్రభుత్వం మేడిగడ్డకు రమ్మన్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదు? ఇప్పుడు మీరు రమ్మంటే ఎట్లా వస్తాం?

# బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఫైర్..



02

రాముని పేరుతో గెలవాలని చూస్తే ప్రజలే బుద్ధిచెబుతారు

కరీంనగర్ ఎంపీగా గెలిచి ఐదేళ్లు అవుతుంది.

ఈ ఐదేళ్లలో నువ్వు చేసిన అభివృద్ధి ఎక్కడో చెప్పు అంటూ పొన్నం ప్రశ్నించారు.

ప్రజా గొంతుక

గురువారం 29 ఫిబ్రవరి 2024

## నారిమన్ స్మృతి న్యాయనిష్ఠకు స్ఫూర్తి

పాతికేళ్ల నాటి మాట. 1999లో ఒక రోజు అప్పటి కేంద్ర హోంమంత్రి లాల్‌కృష్ణ ఆడ్వాణీ నుంచి సీనియర్ న్యాయవాది ఫాలి నారిమన్‌కు ఫోన్ వచ్చింది. 'రాజ్యసభకు మిమ్మల్ని నామినేట్ చేయాలనుకుంటున్నాము' అని ఆడ్వాణీ ఆయనకు చెప్పారు. 'నాకు ఇష్టం లేదు..' నారిమన్ అని జవాబిచ్చారు. 'నేను, వాజపేయి కలిసి నిర్ణయించాం. మీరు అంగీకరించాల్సిందే.. నేను ఇప్పుడే రాష్ట్రపతి వద్దకు వెళు తున్నాను' అని ఆడ్వాణీ చెప్పారు. అనేక ఒత్తిళ్ల మధ్య నారిమన్ అందుకు అంగీకరించారు. అంతకు ముందు ఆయనను అటార్నీ జనరల్‌గా నియమించాలని దేవెగౌడ, వాజపేయి అనుకున్నప్పటికీ నారిమన్ అందుకు నిరాకరించారు. తనకు ఒక పార్టీ మనిషిగా గుర్తింపు రాకూడదని ఆయన భావించడమే ఇందుకు కారణం.నారిమన్‌ను రాజ్యసభ సభ్యుడుగా బీజేపీ ప్రభుత్వం నామినేట్ చేసినప్పటికీ ఆయన వాజపేయి ప్రభుత్వ విధానాలను విమర్శించకుండా ఉండలేదు. గుజరాత్ అల్లర్ల హింసాకాండను, ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే రాజకీయాలను ఆయన తీవ్రంగా నిరసించారు. ప్రతిపక్ష నేత సోనియా గాంధీతో పాటు గుజరాత్‌కు వెళ్లి ప్రజల మధ్య శాంతి నెలకొనేలా చేయాలని మరో నామినేటెడ్ సభ్యుడు నానాజీ దేశ్‌ముఖ్ చేసిన సూచనను అమలు చేయాలని కోరారు. 1947లో కోల్‌కతా, నౌఖాలిలో అల్లర్లు జరిగినప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు మహాత్మాగాంధీ ముస్లింలీగ్ నాయకుడు సుహ్రావర్దీతో కలిసి అక్కడికి వెళ్ళిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గుజరాత్ అల్లర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ నియమిస్తే దర్యాప్తు సరిగా జరుగుతుందని, ఈ కమిషన్‌కు విస్తృతాధికారాలు ఉంటాయని అడ్వాణీకి సభాముఖంగా నారిమన్ చెప్పారు. మోదీని కాపాడాలనే ఉద్దేశంతో ఉన్న ఆడ్వాణీ, నారిమన్ సూచనను పాటించలేదన్నది వేరే విషయం. 'అధికార దురహంకారంతో ఉన్న వారు తాము చేసేవన్నీ సరైనవని భావిస్తారు. కాని అది వాస్తవం కాదు' అని నారిమన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తమను బీజేపీ ప్రభుత్వమే నామినేట్ చేసిందని తెలిసినప్పటికీ నానాజీ దేశ్‌ముఖ్, నారిమన్ లాంటి ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తులు ఎక్కడ ఉన్నా వాస్తవాలు చెప్పేందుకు వెనుకాడలేదు. అయినా వాజపేయి, ఆడ్వాణీ లాంటి నేతలు వారి పట్ల వ్యతిరేకత వ్యక్తం చేయలేదు. అది నాటి కాలం.ఈ నెల 21న తన 93వ ఏట మరణించిన ఫాలీ నారిమన్ (1929%--%2024) సుదీర్ఘకాలం న్యాయవాద వృత్తిలో ఉన్నప్పటికీ ప్రజల హక్కుల గురించి పెద్దగా పోరాడిన వ్యక్తి కాకపోవచ్చు. భోపాల్ విషవాయు ఘటనకు కారణమైన యూనియన్ కార్బైడ్ తరఫున వాదించి ఉండవచ్చు. రాజకీయ పార్టీలు, పారిశ్రామికవేత్తలు అప్పగించిన పలు కేసులకు ప్రాతినిధ్యం వహించి ఉండవచ్చు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ న్యాయకళాశాలలో చదువుకుని న్యాయవాద వృత్తి చేపట్టిన తొలితరం న్యాయవాదుల్లో నారిమన్ ఒకరు. వలసవాదం నుంచి భారతదేశాన్ని విముక్తం చేసి మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని చట్టాలకు, ప్రభుత్వ విధానాలకు అన్వయించేందుకు కృషి చేసిన న్యాయవాదుల్లో నారిమన్ ప్రముఖుడని ప్రముఖ న్యాయవాది ఇందిరా జై సింగ్ వ్యాఖ్యానించారు. తాను ప్రజల తరఫునా, ఆయన పరిశ్రమ తరఫునా వాదించినప్పటికీ తన క్లయింట్లు ఏది కోరుకుంటున్నారో అందుకు అనుగుణంగా నిర్దిష్టంగా, న్యాయసూత్రాలకు అనుగుణంగా వాదించి ఫలితాలను సాధించగల వృత్తి నైపుణ్యం ఆయనకు ఉండేదని ఆమె ప్రశంసించారు. న్యాయమూర్తిగా పనిచేసే అవకాశాలు కూడా కాదనుకుని జీవితాంతం న్యాయవాదిగానే ప్రాక్టీసు చేయడం ద్వారా ఆ వృత్తికి విలువ తీసుకువచ్చి తన తర్వాతి తరాల న్యాయవాదులను ప్రభావితం చేసిన వారిలో నారిమన్ ప్రథమ శ్రేణిలో ఉంటారనడంలో సందేహం లేదు.ఫ్రీ మార్కెట్‌ను నారిమన్ విశ్వసించినప్పటికీ కొన్ని విలువలకు కట్టుబడి ఉన్నారని ఆయన జీవితంలో అనేక ఉదంతాలు నిరూపిస్తాయి. ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ ఆయన తనకు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఇచ్చిన అదనపు సొలిసిటర్ జనరల్ పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం కేటాయించిన బంగళాను ఖాళీ చేయాల్సి రావడంతో ఆయనకు అద్దె ఇల్లు ఇచ్చేందుకు ఢిల్లీలో పలువురు నిరాకరించారు. 'ఈ దేశంలో రాజ్యాంగ నిర్వాహకులపైనే ఆధారపడలేం' అని ఆయన ఎమర్జెన్సీ గురించి రాశారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, చివరకు భారత రాష్ట్రపతి మొదలైన రాజ్యాంగ నిర్వాహకులు కూడా రాజ్యాంగాన్ని పరిరక్షించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.'బిఫోర్ ద మెమోరీ ఫేడ్స్' (జ్ఞాపకాలు చెరిగిపోకముందు) అన్న శీర్షికతో రాసిన తన ఆత్మకథలో నారిమన్ ఎమర్జెన్సీ సమయంలో తనకు ఎదురైన ఒక అనుభవాన్ని వివరించారు. అదనపు సొలిసిటర్ జనరల్‌గా రాజీనామా చేసిన తర్వాత విశాఖపట్టణంలో న్యాయవాదుల సదస్సుకు హాజరైనప్పుడు ఒక నిర్వాహకుడు ఆయన వద్దకు వచ్చి లా కాలేజీలో చదువుతున్న తన కుమారుడిని మీసా కింద అరెస్టు చేశారని ఆందోళనతో చెప్పారు. ఇందిరాగాంధీ 20 సూత్రాలకు మద్దతుగా మరుసటి రోజు ఊరేగింపు జరపాలని క్లాసులో లెక్చరర్ చెప్పడంతో ఆ విద్యార్థి లేచి నిలబడి క్లాసులు జరుగుతున్న సమయంలో ఊరేగింపులేమిటి? అని అడిగాడట. ఇది అతడికి, కొందరు తోటి విద్యార్థులకూ మధ్య వాదనకు దారితీసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో దేశ భద్రతకు ఆ విద్యార్థి ముప్పుగా పరిణమించాడని జిల్లా మెజిస్ట్రేట్ నిర్ధారించడంతో పోలీసులు అర్ధరాత్రి వెళ్లి ఆ విద్యార్థిని అరెస్టు చేశారు. న్యాయవాదుల సదస్సుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణయ్యర్ కూడా హాజరు కావడం, కొంతమంది పెద్దలు కలుగ చేసుకోవడంతో అతడి నిర్బంధపు ఉత్తర్వులు రద్దు అయ్యాయి. కాని అప్పటికే ఆ విద్యార్థిని పోలీసులు రాష్ట్రంలో ఏదో మారుమూల జైలుకు తరలించారు. ఎందరో ప్రయత్నించిన మీదట అరెస్టయిన మూడు వారాల తర్వాత ఆ విద్యార్థి విడుదలయ్యాడు!ఈ విషయాన్ని ఉటంకిస్తూ మీసా వంటి దుర్మార్గపు చట్టాలు అమలు చేసేటప్పుడు అధికారులు బాధ్యతారహితంగా, నిర్విచక్షణగా వ్యవహరిస్తారని, కోర్టులు కూడా అనేక సందర్భాల్లో జోక్యం చేసుకోబోవని నారిమన్ లాంటి ప్రముఖ న్యాయవాదే వ్యాఖ్యానించారు. ఇవాళ దేశంలో ఇదే పరిస్థితి కనపడుతోంది. ఎమర్జెన్సీలోనే కాదు, గుజరాత్‌లో క్రైస్తవ మతస్థులపై దాడులు జరిగినప్పుడు నారిమన్ గుజరాత్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించకుండా ఒక కేసు నుంచి తప్పుకున్నారు.పలు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలు నారిమన్ సలహాపై ఆధారపడేవారు. ఆలమట్టి కేసులో కర్ణాటక తరఫున నారిమన్, ఏపీ తరఫున గంగూలీ వాదించడం చూసినప్పుడు కళ్ల ముందు నదులు ప్రవహిస్తున్నట్లుండేది. నారిమన్ మూలంగా నీటిపారుదల రంగంలో కర్ణాటక అనేక ప్రయోజనాలు పొందింది.భోపాల్ గ్యాస్ లీక్ కేసులో యూనియన్ కార్బైడ్‌కు ప్రాతినిధ్యం వహించినందుకు ఆయన పలు సందర్భాల్లో విచారం వ్యక్తం చేశారు. 'ఫాలీ టూ వాజ్ ఫాలిబుల్' (ఫాలీ నారిమన్ కూడా తప్పులు చేస్తాడు). 'ఇది నేను జీవితంలో చేసిన అతి పెద్ద తప్పు' అని ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్నారు. 'ఎంత మంది న్యాయవాదులు తాము వృత్తి జీవితంలో చేసిన తప్పులు అంగీకరిస్తారు?' అని ఇందిరా జై సింగ్ ప్రశ్నించారు.నారిమన్ మరణించిన వేళ ఆయన సుదీర్ఘకాలం వాదించిన సుప్రీంకోర్టు నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందా అన్న ప్రశ్నను వేసుకోవడం అవసరం. తమిళనాడులో ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు మనీలాండరింగ్ చట్టం క్రింద సమన్లు జారీ చేసే అధికారం ఈడీకి ఉంటుందని సుప్రీంకోర్టు మంగళవారం తీర్పుచెప్పింది. దీనితో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల మెడలు కేంద్రం చేతుల్లోకి చిక్కుకోకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో వేల కోట్ల మేరకు అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు నివేదికలు అందినప్పటికీ అలాంటివేవీ జరగలేదని జిల్లాకలెక్టర్లందరూ ఒకే వివరణ ఇచ్చారని సుప్రీంకోర్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నివేదించింది. గుజరాత్‌లో కూడా పెద్ద ఎత్తున అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నాయి. ఏపీ, గుజరాత్‌తో సహా అన్ని రాష్ట్రాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై ఈడీ విచారించి అక్కడి కలెక్టర్లందరినీ కోర్టుకీడ్చాలని సుప్రీంకోర్టు చెప్పగలదా?'భగవంతుడే సుప్రీంకోర్టును కాపాడాలి' అని దేశ సర్వోన్నత న్యాయస్థానంలో జరుగుతున్న పరిణామాలపై నారిమన్ ఒక పుస్తకం రాశారు. తాను వృద్ధుడవుతున్న కొద్దీ, భారత రాజ్యాంగాన్ని, దాని పీఠికలో చేర్చిన లౌకిక వాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను ఆయన అధికంగా గుర్తించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక వ్యక్తినీ దృష్టిలో ఉంచుకుని రూపొందించిందని, సమూహాన్ని

## ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మహిళలను దర్యాప్తు సంస్థలు ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరగాల్సి ఉంది. అయితే, కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణను త్వరగా జరపాలని కవిత తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మార్చి 13న చూస్తామని ధర్మాసనం తెలిపింది.కాగా, మద్యం కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గతేడాది కవిత సవాలు చేశారు. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్లపై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు గత విచారణలో జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. 3 కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.

## అప్పటివరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను వదిలేదే లేదు- జగ్గారెడ్డి వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో అధికార, విపక్ష నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. సై అంటే సై అంటూ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. హైదరాబాద్ గాంధీ భవన్ లో మాట్లాడిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.మేడిగడ్డనా? బొందల గడ్డనా? మేడిగడ్డకు ఏం పీకడానికి వెళ్తున్నారు? అని కేసీఆర్ అనడాన్ని జగ్గారెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ అలాంటి మాటలు మాట్లాడటం సరైనదా? అని జగ్గారెడ్డి నిలదీశారు. మేడిగడ్డకు వెళ్లి ఏం చేస్తారు? అని నల్లొండ సభలో కేసీఆర్ అన్నారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. మరిప్పుడు బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డకు ఎందుకు వెళ్తున్నారు? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.కేసీఆర్ అవినీతిని బయటపెట్టేందుకే మేము మేడిగడ్డకు వెళ్ళామన్నారాయన. మేడిగడ్డను బొందలగడ్డతో పోల్చిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పేంత వరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను వదిలేదే లేదన్నారు. ప్రభుత్వం మేడిగడ్డకు రమ్మన్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదు? ఇప్పుడు మీరు రమ్మంటే ఎట్లా వస్తాం? అని బీఆర్ఎస్ నేతలపై ఎదురుదాడికి దిగారు జగ్గారెడ్డి.మరోవైపు బీజేపీ నేతలపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. "దునియాలో ప్రజలు ఎవరూ దేవుడిని మొక్కడం లేదు. మేమే మొక్కుతున్నం అన్నట్లుగా ఉంది బండి సంజయ్ వ్యవహారం. శ్రీరాముడు బీజేపీలో కొంతమందికే దేవుడా? శ్రీరాముడు తల్లిని గౌరవించే మహానుభావుడు. తల్లి మాటలు కాదనకుండా వనవాసం పోయిన గొప్ప వ్యక్తి. బండి సంజయ్ లో రాముడి విలువలు ఏ మాత్రం లేవు. పొన్న%శ్% ప్రభాకర్ తల్లిని కామెంట్ చేసి బండి సంజయ్ శ్రీ రాముడికున్న విలువను తగ్గించారు. రాముడికున్న గొప్ప చరిత్రను దిగజారుస్తున్నారు. బండి సంజయ్ బేషరతుగా పొన్నం ప్రభాకర్ కు క్షమాపణలు చెప్పాలి" అని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.

## బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఫైర్..

మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాముని పేరుతో కోట్ల రూపాయలు అడుక్కునే మీరు దొంగలు.. నేను ఏనాడైనా అడిగి ఉన్నట్లయితే నేను సజీవ దహనం చేసుకుంటా. మీ అమ్మకు పుట్టినావా అంటూ నువ్వే మాట్లాడి.. నన్ను అమ్మ పేరుతో రాజకీయం చేస్తున్నావా అంటావా? బతికున్న మా అమ్మను ఉద్దేశిస్తూ.. మీ అమ్మ ఆత్మ గోషిస్తుందని అంటావా.. ఇప్పుడు మా అమ్మ కాళ్లకు మొక్కుతా అని దొంగ కన్నీరు పెడుతా అంటూ బండి సంజయ్ పై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు.కరీంనగర్ ఎంపీగా గెలిచి ఐదేళ్లు అవుతుంది. ఈ ఐదేళ్లలో నువ్వు చేసిన అభివృద్ధి ఎక్కడో చెప్పు అంటూ పొన్నం ప్రశ్నించారు. హిందువు అని చెప్పుకుంటున్నావుగా.. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి చేశావా బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రశ్నించారు. మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టుడుతప్ప నియోజకవర్గంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏమీలేదని పొన్నం విమర్శించారు. నువ్వు నా తల్లి గురించి మాట్లాడావు.. నా తల్లి ఏడుస్తుంది.. ఆమె గోస నీకు తగులుతుంది అంటూ మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.హుస్నాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద బతికున్న మా అమ్మను పట్టుకుని తప్పుగా మాట్లాడావు.. మా అమ్మ గోసిస్తుంది. భార్య పుస్తెలు అమ్మి ఎన్నికల్లో పోటీచేశా అంటున్నావు.. నీకు పుస్తెల విలువ తెలుసా సంజయ్ అంటూ పొన్నం ప్రశ్నించారు. పోయినసారి హిందువు పేరుతో రాజకీయం చేసి గెలిచావు.. ఇప్పుడు రాముని పేరుతో గెలవాలని చూస్తే ప్రజలే బుద్ధిచెబుతారు సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## నిరుద్యోగ యువత మోసపోవద్దు

### మోసపూరిత ఏజేన్సిలపై కఠినంగా వ్యవహారిస్తాం

### ఏజెన్సీ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



నిరుద్యోగ యువత మోసపూరితమైన మాటలను నమ్మి ఉద్యోగాల వేటలో యువత మోసపోవద్దు అని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో టోకరా అనే శీర్షికతో వివిధ తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ స్పందిస్తూ కలెక్టరేట్ లో శానిటేషన్ (స్యావెంజర్) నిమిత్తం కమిటీ ద్వారా ముగ్గురు స్యావెంజర్లను టెండర్ నిర్వహించి మణికంఠ ఏజెన్సీ ద్వారా సెప్టెంబర్,2023 మాసంలో తీసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగాల పేరిట మణికంఠ ఏజెన్సీ ఇతరుల వద్ద నుండి వసూలు చేసిన డబ్బులకు కలెక్టరేట్ కు సంబంధం లేదని బద్నాం చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.సంబంధిత కమిటీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై నియమించిన వివరాలను జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే కి పంపించటం జరిగిందని, మోసపూరితంగా నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసిన మణికంఠ ఏజెన్సీ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి కి సూచించారు.యువత మోసపోకుండా సంబంధిత శాఖ ల అధికారులను, ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ వివరాలు తెలుసుకోవాలని ఎక్కడ కూడా ఏజెన్సీ లకు డబ్బులు ఇచ్చి మోసపోకుడదని యువతకు సూచించారు

## ఇంటర్ పరీక్షలు షురూ

### విద్యార్థులు తప్పనిసరిగా ఈ సూచనలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ పరీక్షలు (%ూ ×త్‌వతీ జుఇఖఎం%) ప్రారంభమయ్యాయి. నేటి నుంచి మార్చి 19 వరకు ఇవి జరగనున్నాయి. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది పరీక్ష రాయనున్నారు. మొదటి సంవత్సరంలో 4,78,718, రెండో సంవత్సరంలో 5,02,260 మంది హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా కాపీ కొట్టినా.. ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.

### రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థికి గాయాలు

ఇంటర్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (17) ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పరీక్ష రాసేందుకు బుధవారం ఉదయం బైక్‌పై ఇచ్చోడకు బయల్దేరాడు. మార్గమధ్యంలో హైవేపై బస్సు నిలిపి ఉండటంతో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. దీంతో విద్యార్థి తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఇచ్చోడ పీహెచ్‌సీనిక తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

## కేటీఆర్ క్షమాపణ

### చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతాం

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఆస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయటపెట్టాలని కోరారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని ఆమె హెచ్చరించారు.ఇదిలావుండగా.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కేటీఆర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటించి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి కనీసం 30 సీట్లు కూడా వచ్చేవి కావని కుండబద్దలు కొట్టారు. అసలు రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని, అతని పాత బుద్ధులన్నీ మెల్లగా బయటకు వస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ఊహించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో.. కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన తేదీలు ఖరారు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మార్చి మొదటి వారంలో తెలంగాణలో పర్యటించనున్నారు.మార్చి 4, 5 తేదీల్లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటిస్తారు. రెండ్రోజులపాటు అదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటిస్తారు. 4వ తేదీన అదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న ప్రధాని.. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అదేరోజు అదిలాబాద్ జిల్లాలో బీజేపీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగింస్తారు. మరుసటి రోజు (మార్చి 5న) సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగిస్తారు.

### ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ ఇలా..

మార్చి4వ తేదీ ఉదయం 9:20 నిమిషాలకు ప్రత్యేక విమానంలో నాగపూర్ చేరుకోనున్న నరేంద్ర మోదీ.. అక్కడినుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉదయం 10.20 నిమిషాలకు ఆదిలాబాద్ కు చేరుకుంటారు.

ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అధికారిక కార్యక్రమంలో నరేంద్ర మోదీ పాల్గొంటారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు.

ఉదయం 11.05 నుండి 12.00 వరకు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం తమిళనాడు వెళ్తారు.

రాత్రి 7.45 గంటలకు ప్రత్యేక విమానంలో తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

రాత్రి 8.00 గంటలకు రాజ్ భవన్ కు చేరుకొని అక్కడే మోదీ బస చేస్తారు.

5వ తేదీ పర్యటన వివరాలు ..

5వ తేదీన ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలుదేరి.. బేగంపేట విమానాశ్రయంకు వెళ్తారు. అక్కడి నుంచి సంగారెడ్డికి బయలుదేరుతారు.

10:40 నిమిషాలకు సంగారెడ్డికి చేరుకుంటారు.

10:45 నుండి 11:15 నిమిషాల వరకు అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనతో పాటు పూర్తయిన ప్రాజెక్టులను మోదీ జాతికి అంకితం చేస్తారు.

ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12: 45 నిమిషాల వరకు పార్టీ పరంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగిస్తారు.

సంగారెడ్డి బహిరంగ సభ అనంతరం బేగంపేట ఎయిర్ పోర్టుకు మధ్యాహ్నం 12: 55 కు చేరుకుంటారు.

## జ్యోతిర్లింగ మహా పడిపూజ పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 28

జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో ఆంజనేయులు గౌడ్, అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి జ్యోతిర్లింగ మహా పడిపూజకు సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లు శివరాజ్,ఆంజనేయులు,రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, శేఖర్ రెడ్డి,శివస్వాములు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## బొల్లారం మున్సిపల్ సెయింట్ జాన్స్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం



ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 28

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తమలోని ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి నగదు బహుమానాన్ని అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా జాతీయ విజ్ఞాన దినోత్సవ శుభాకాంక్షలు.ప్రతీ సంవత్సరం విద్యార్థులలోని మానసిక విజ్ఞానాన్ని పెంపొదించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా అవసరమని,ఈ కార్యక్రమాల వలన విద్యార్థులలో తమ అంతర్గత,సామజిక,సాంఘిక విలువలను వృద్ధి పరుచుకునే అవకాశం ఉంటుందని,సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్యానికి,విద్యార్థిని విద్యార్థులకు నా అభినందనలు తెలుపుతున్నా అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూపల్లి రాజశేఖర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## నరేంద్ర మోడీ బహిరంగ సభకు పటేల్ గూడ గ్రామంలో స్థలం పరిశీలిస్తున్న బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 28

త్వరలో సంగారెడ్డి జిల్లా లొ జరగబోయే నరేంద్ర మోడీ బహిరంగ సభకు పటాన్చెరువులోని పటేల్ గూడెం గ్రామం లో స్థలం పరిశీలిస్తున్న వెంకటరామిరెడ్డి కామారెడ్డి శాసనసభ సభ్యులు మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు బీజేపీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ప్రజా గొంతుక గద్వాల టౌన్......... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. సర్ సివి రామన్ శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు వివిధ శాస్త్రవేత్తల వేషధారణలో ఆయా శాస్త్రవేత్తల గురించి, వారి కృషి గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ కు సంబంధించి విద్యార్థులకు క్విజ్ పోటీలు, రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. శాస్త్రవేత్తల వేషధారణలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. క్విజ్, రంగోలి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీరుద్దీన్, అరుణ శ్రీ, రాజా నందం, విజయేశ్వరి, జానకి రాములు, సంతోషి, విద్యా రాణి, మోహన్ తపాల్గొన్నారు.

### తెలంగాణా ప్రభుత్వం నుండి

# అహోబిళ మఠం కు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్లిన తెలంగాణా దేవదాయ శాఖ కమీషనర్ అనీల్ కుమార్.

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

అహోబిళంలోని రుద్రవరంకు తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్, జోగులాంబ ఆలయ ఇఓ పురేందర్ కుమార్ బుధవారం ఏపీ లోని అహోబిళ మఠానికి చెందిన రుద్రవరం నరసింహ స్వామి వారి ఆలయానికి తెలంగాణ ప్రభుత్వం నుండి పట్టువస్త్రాల సమర్పించారు.

ఈ నెల 28వ తేది తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ , ఏపీలోని రుద్రవరంకు చేరుకున్నారు. అక్కడి అర్చకులు, నిర్వాహకులు వీరికి ఘన స్వాగతం పలికారు.

అహోబిళం మఠం పిలుపు మేరకు...

పూర్వం కాతీయ వంశంలోని ప్రతాపరుద్రవర్మ అహోబిళం దగ్గర లోని రుద్రవరం అనే గ్రామంలో వారి ఆలయం నిర్మాణం చేశారట. అయితే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ అహోబిళ మఠం వారు తెలంగాణ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. ప్రతాపరుద్ర వర్మ కట్టించిన ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు జరుగుతన్నాయని, నాటి సాంప్రదాయానికి వన్నె తెచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేయాలని లేఖ రాశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ లేఖకు స్పందిస్తూ ఈ బాధ్యతలను రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖకు అప్పగించారు. దీంతో దేవదాయశాఖ పట్టు వస్త్రాలు, ఇతర పూజా ద్రవ్యాలు, మంగళద్రవ్యాలను తీసుకువెళ్లడంలో భాగంగా జోగులాంబ ఆలయ ఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా 28వ తేదీ తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్ అహోబిళం దగ్గర లోని రుద్రవరంకు



చేరుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక్కడికి రావడం జరిగిందని అధికారిక లాంచనాలతో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు.


## భావోద్వేగానికి గురైన జర్నలిస్టు కృష్ణ మోహన్ సుమలత కుటుంబ సభ్యులు



ప్రజా గొంతుక (భూత్పూర్) వికే

భూత్పురు మున్సిపల్ పరిధిలోని సిద్దయ్యపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గత తెలంగాణ ప్రభుత్వం లో జర్నలిస్టు కోటా క్రింద జర్నలిస్ట్ కృష్ణ మోహన్ కు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు డబుల్ బెడ్ రూమ్ అందించారు .ఈ రోజు పూజ కార్యక్రమం వుండటం తో జర్నలిస్టు కుటుంబం పిలుపు పేరుకు ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు వెళ్ళడం జరిగింది.మా జీవితంలో ఇల్లు కట్టుకోలేని మాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ మీరు చేసిన మేలు జీవితాంతం మారువలేమని కుటుంబ సబ్యులు కన్నిటిపర్యంతమయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన,నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం జిల్లా చైర్మన్ వర్ర వెంకటరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /
నాగార్జున సాగర్ నియోజక వర్గం/ తిరుమలగిరి సాగర్

నల్లగొండ జిల్లా: నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం తిరుమలగిరి గ్రామం శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాలునందు తిరుమలగిరి గ్రామ వాస్తవ్యులు ముక్క మాల అంజయ్య యాదవ్ -పార్వతి యొక్క ఏకైక పుత్రుడు గౌతమ్ %ఆ% సుప్రియ వివాహలి మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

లితెలంగాణ మలిదశ ఉద్యమకారుడు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి -గంగ భవాని తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్స్ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ పరిధిలో బేటి బచావో బెటి పడావో కార్యకరమం హాలియలో ఏర్పాటు చేయడం జరిగింది సిడిపి ఓ గంధం పద్మావతి మాట్లాడుతూ ముందుగా మార్చి నెలలో పోషన్ పక్వాడ కార్యక్రమాలు మార్చి 1 నుండి 15 వరకు నిర్వహించాలని తదుపరి బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశ్యం ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా పుస్తకాలు మోయవలసిన వారు గుండెలపై పుస్తెల భారం,మోయవలసి వస్తుందని,స్కూల్ మానివేసి బాల కార్మికులు గా మారడం, లింగ వివక్షత వలన ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలు చేయడం,2011 లెక్కల ప్రకారం బాలికల నిష్పత్తి 1000 మంది బాలురకు 923 మంది బాలికలు మాత్రమే ఉన్నారు లింగ వివక్షత వలన అత్యాచారాలు అరాచకాలు సమాజంలో ఎక్కువగా జరుగుచున్నవి ఇవన్నీ ఆపాలంటే లింగ వివక్షతను రూపుమాపాలి ఆడ పిల్లని పుట్టనివ్వాలి ఎదగనివ్వాలి చదవనివ్వాలి ఈ నినాదంతో ప్రజలలో మార్పు తీసుకుని రావాలి అని చెప్పడం జరిగింది, పిల్లలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు జరిగితే హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 ఫోక్సో చట్టాలు బాలికల కోసం పనిచేస్తున్నాయి ప్రభుత్వ పథకాలను బాలికల కోసం వినియోగించుకోవాలని వారిని ఉన్నత చదువులు చదివేలా గ్రామ పరిధిలో మార్పు తీసుకు రావాలని అంగన్వాడీ టీచర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది, అలాగే డైరెక్టేట్ హైదరాబాద్ నుండి వచ్చిన సర్టిఫికెట్స్ సి డి పి ఓ, టీచర్స్ కు ఇవ్వడం జరిగింది, కార్యక్రమంలో సూపర్వైజర్ కే రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుమల మండలం

నల్గొండ లో గుండగాని మైసయ్య గార్డెన్స్ లో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున రెడ్డి గారి సోదరుడు మహేందర్ రెడ్డి కుమారుడు, శ్రీనాధపురం గ్రామవాస్తవ్యులు అయినటువంటి కాళం చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె కాళం అశ్విత – రేగట్టె కౌశిక్ రెడ్డి గార్ల వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, బోయగూడెం మాజీ యంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి,కోడుమూరి నారాయణ రెడ్డి, అబ్దుల్ కరీం, గద్దం సజ్జన్,వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, మల్లయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు....

## విజయవంతంగా సాగిన ఇంటర్ పరీక్ష.



6సెంటర్స్ లో 2376 మంది విద్యార్థులకు గాను 2229 మంది హాజరు.

మొదటి పరీక్షకు 147మంది విద్యార్థులు గైర్హాజరు.

వివరాలు వెల్లడించిన కాస్టోడియన్ శ్రీకాంత్.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. షాద్ నగర్ పరిధిలోని ఆరు సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు కొనసాగిన మొదటి పరీక్షకు ప్రథమ సంవత్సర విద్యార్థులు 2376 మందికి గాను 2229 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో షాద్ నగర్ జూనియర్ కళాశాల లో 22 మంది, ప్రతిభ జూనియర్ కాలేజ్ లో 26, విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ లో 40, విజేత జూనియర్ కాలేజ్ లో 29, విశ్వభారతి జూనియర్ కాలేజ్ లో 18, అదేవిధంగా మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 మంది చొప్పున మొత్తం 147 మంది విద్యార్థులు గైర్హజరైనట్లు కస్టోడియన్ శ్రీకాంత్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలకు హాజరైన విద్యార్థులు అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తద్వారా ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సజావుగా రాయడానికి వీలవుతుందని ఆయన సూచించారు. పరీక్షలను పకడిబందీగా నిర్వహిస్తున్నామని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నమని ఆయన వివరించారు.

## ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన హాలియా మున్సిపాలిటీ కమిషనర్



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం/

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నివాసం లో,హాలియా మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగర్జున సాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహ్నియుద్దీన్, నియోజకవర్గ మైనార్టీ పెద్దలు మొహమ్మద్ జానిమియా, పాల్గొనడం జరిగింది..

# ఆర్థికంగా పీడించొద్దు .. మెరుగైన వైద్యాన్ని అందించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఏబీవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి రెండవ బ్లాకు ప్రారంభించిన "ఎమ్మెల్యే శంకర్"**

**హాజరైన ఎంపీపీ ఇద్రీస్, జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ నియోజకవర్గంలో ఎక్కువ శాతం పేద ప్రజలు ఉన్నారని వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని మంచి మెరుగైన వైద్యాన్ని అందించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు బుధవారం పట్టణంలోని పరిగి రోడ్డులో ఏబీవీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రెండవ బ్లాక్ ను ఎమ్మెల్యే శంకర్ మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక మహిళా కౌన్సిలర్ శ్రావణితో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఏబీవీ ఆసుపత్రి దినదిన ప్రవర్తమానంగా వెలుగొందాలని అన్నారు. పేద ప్రజలను ఎల్లప్పుడూ దృష్టిలో పెట్టుకుని వారికి ఆర్థికంగా ఎక్కువ ఖర్చు కాకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని పేర్కొన్నారు. మంచి సాంకేతిక పరిజ్ఞానంతో విలువైన వైద్యంతో వారికి వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నేటి సమాజంలో ప్రైవేటు వైద్యం అందనీ ద్రాక్షగా మారుతోందని అందుకే ప్రైవేట్ సంస్థలు పేద ప్రజల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వైద్యం అందించాలని సూచించారు. వ్యవస్థలో ఎవరు ఎన్ని సేవలు చేసిన ఏ రంగాల వారైనా సరే పేదల వైద్యం కోసం ఎప్పుడైనా సిఫార్సు చేస్తారని వారి సిఫార్సులను దృష్టిలో పెట్టుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం ఎం.డి డాక్టర్ ఆనంద్, భార్గవి దంపతులకు సూచించారు. వైద్య సేవల్లో మంచిని స్వీకరిస్తామని చెడును స్వీకరించబోమని దానికి అనుగుణంగానే ప్రైవేట్ ఆస్పత్రులు ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. రెండవ బ్లాక్ ఏర్పాటు చేసినందుకు డాక్టర్



ఆనంద్, భార్గవి దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్, భార్గవి దంపతులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రావణిలకు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇద్రీస్, జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ నేతలు అందే మోహన్ సయ్యద్ ఖదీర్ సింగారం సుదర్శన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే - ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ స్థానిక టైం పాఠశాలలో జాతీయ సైన్స్ దేను ఎంతో ఘనంగా జరుపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి టైం పాఠశాల ప్రదానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి పాల్గొని సి వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నాడు ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఇంత అభివృద్ధి చెందింది అంటే దానికి కారణం శాస్త్రవేత్తల మొక్క మేథస్సు అని అన్నారు. సి వి రామన్ భారత గడ్డపై చదువు కొని రామన్ ఎఫెక్ట్ కనిపెట్టి ప్రపంచానికి తలమానికంగా మార్చాడు. ఆయన సేవలకు గుర్తుగా నోబెల్ బహుమతి వచ్చిందని,ప్రతికదలిక సైన్స్ పైనే ఆధారపడి ఉంటుందని రామన్ చంద్రశేఖర్ గురించి అనేక విషయాలువివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, మారుతీ టెక్నాలజీస్, ఎస్వీ ఇన్ఫోటెక్, తలసీమియా, సికిల్సెల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు.

ప్రజా గొంతుక దిల్సుకనగర్:

దిల్ సుఖ్ నగర్ లోని ఎస్వీ ఇన్ఫో టెక్ లో ఏర్పాటు చేసిన శిబిరాన్నిరోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ సురేశ్ గుప్తా ప్రారంభించారు. 32 మంది విద్యార్థులు, యువ కులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వా హకులు మాట్లాడుతూ.. తలసీమియా, సికిసెల్ ఎనీమియాతో బాధపడుతున్న చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరక్క ఇబ్బందులు పడుతున్నారని, వారికి అండగా నిలవాలని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విసిరెడ్డి లక్ష్మి, సభ్యులు %జూ%.శ్యామ సుందరి, నిర్వాహ కులు మారుతి టెక్నాలజీస్ డైరెక్టర్ కె. మారుతి, ఎస్వీ ఇన్ఫోటెక్ డైరెక్టర్ కమలాకర్రాజు పాల్గొన్నారు.




# మేరు సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రము లో మేరు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్

ఫిబ్రవరి 28 టైలర్స్ డే పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మేరు సంఘం మండల, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ గణేష్, అధ్యక్షతన జరిగిన టైలర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు , హాజరై కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియాస్ హెూవే చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ వివిధ రూపాలలో టైలర్లు దుస్తులు కుట్టి మానవునికి అందాన్ని తీసుకొచ్చి సమాజంలో గొప్పగా జీవించడానికి మానవుడు వేసుకునే దుస్తులే కారణమని, మేరు కులస్తులు అనాదిగా తమ కులవృత్తి అయిన కుట్టుపని పై ఆధారపడి బీదరికంలో జీవిస్తున్నారని, వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. స్కూల్లో, కాలేజీల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలు, మేరు మహిళా సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుట్టుపని చేస్తున్న సందర్భంలో కంటి చూపు మందగిస్తున్న వృత్తిని కొనసాగిస్తున్నామని 50 సంవత్సరాలు నిండిన మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో మేరు సంఘం , నాయకులు కొత్తకొండ గణేష్ ,సంఘ వెంకటేశ్వర్లు, పెండ్యాల శ్రీనివాస్, కీర్తి సురేష్, రామగిరి సతీష్, రామగిరి లక్ష్మయ్య, గట్ల వరుణ్, కీర్తి రామ్మోహన్, సంఘ రాజేష్, కొత్తకొండ ఓం చందర్,కొత్తకొండ సరళ,పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన పాల్తి శంకర్ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నేటి నుండిఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈరోజు అనగా బుధవారం నుండి జరగనున్నాయి. మొదట బుధవారంతో ప్రథమ,గురువారంతో ద్వితీయ సంవత్సర సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్నాయి.పరీక్షలు దాదాపు రెండు సంవత్సరాలుగా కష్టపడి చదవిన ద్వితీయ సంవత్సర విద్యార్దులు,ఒక సంవత్సర కాలం నుండి సిద్దమవుతున్న ప్రథమ సంవత్సర విద్యార్దులు పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

పాల్తి శంకర్ నాయక్



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత.




**గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్. ....**

**బిఆర్ఎస్ నాయకులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మాగ మాస సంకటహర చతుర్థి పూజలు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ మున్సిపాలిటీ 20వ వార్డు వినాయక గంజ్ మార్కెట్ లో గణేష్ దేవాలయంలో ఈరోజు సంకట హర మాఘమాస సంకటహర చతుర్థి పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ మాట్లాడుతూ... దైవచింతనతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు.నేటి సమాజంలో ఆధ్యాత్మికం అనేది కనుమరుగవుతుందని, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరు భక్తి మార్గం వైపు నడవాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏం సాని శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వన్నాడ వెంకటేష్, కోటిలింగం గౌడ్, కత్తి శేఖర్ అప్ప, అఖిల్, అభిలాష్, ట్రస్టు సభ్యులు శంకర్ లాల్ లహెూటి, భగవాన్ దాస్ మాలాని , పూజారి రాజన్ శాస్త్రి, విష్ణవ్ శాస్త్రి మరియు భక్తులు పాల్గొన్నారు. భక్తి మార్గం వైపు నడవాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏం సాని శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వన్నాడ వెంకటేష్, కోటిలింగం గౌడ్, కత్తి శేఖర్ అప్ప, అఖిల్, అభిలాష్, ట్రస్టు సభ్యులు శంకర్ లాల్ లహెూటి, భగవాన్ దాస్ మాలాని , పూజారి రాజన్ శాస్త్రి, విష్ణవ్ శాస్త్రి మరియు భక్తులు పాల్గొన్నారు.

## వివాహ మహెూత్సవానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్లగొండ లో గుండాగాని మైశయ్య గార్డెన్స్ లో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి గారి సొదరుడు మహేందర్ రెడ్డి గారి కుమారుడు,శ్రీనాథ పురం గ్రామ వాస్తవ్యులు కాళం చంద్ర శేఖర్ రెడ్డి గారి కుమార్తె అశ్విత - కౌశిక్ రెడ్డి గార్ల వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సికోటిరెడ్డి ఎమ్మెల్సీ తోపాటుకంచర్ల విజయేందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పేట్ నాగులమ్మ గుడికి 20,000 రూపాయల విరాళం అందజేత



ప్రజా గొంతుక న్యూస్ /మంథని /ఫిబ్రవరి 28

కీ,,శే,,గౌరవ శ్రీ చంద్రుపట్ల సీతారాం రెడ్డి పేరు మీద వారి మనుమడు శ్రీమతి శ్రీ,,కరిష్మా అమిత్ ఈరోజు బోయిన్ పేట్ నాగులమ్మ గుడి కి వారి కుటుంబ సభ్యుల తో వచ్చి దర్శించుకొని 20,000/బి రూపాయలు విరాళం అందజేశారు..

విరాళం అందుకున్న నాగులమ్మ ఆలయ కమిటీ సభ్యులు కరిష్మా అమిత్ కు ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శాస్త్ర వేత్తలుగా ఎదగాలి....



**వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో శాస్త్ర వేత్తలుగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. పట్టణం లోని కాకతీయ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాలను చేరుతారని ఉపాధ్యాయులు చెప్పే ప్రతి పాఠ్యంశాన్ని శ్రద్ధగా వినాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అందె బాబయ్య,మల్చలం మురళి, బిఆర్ఎస్ నాయకులు యుగంధర్ బాబయ్య కరస్పాండెంట్ వంశీకృష్ణ , డైరెక్టర్ బాలా త్రిపుర సుందరి, ప్రిన్సిపల్ సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయిన సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ రామవరం నందు గల జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

## ఘనంగా "టైలర్స్ డే" హాలియా టైలర్స్ యూనియన్






ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే"నిర్వహించారు. హాలియా ప్రధాన కూడలి లో కుట్టు మిషన్ సృష్టి కర్తఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాలియా పురవీధులలో భారీ ర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అయిటిపాములశ్రీనివాస్ మాట్లాడుతూ 'టైలరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలని కోరారు.టైలరింగ్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని అన్నారు. మరియు టైలరింగ్ ఫెడరేషన్' ఏర్పాటు చేయాలనియాభైసంవత్సరాలు దాటిన టైలరింగ్ కార్మికులకు పెన్షన్స్ఇవ్వాలని సెక్రటరీ మూసిని యాదగిరి,డిమాండ్ చేశారు.సహాయ కార్యదర్శి అయిటి పాముల రాము, కోశాధికారి శ్రీనివాసాచారి, అధ్యక్షులు కొంగరి రవి, గడ్డం రమణయ్య. ముఖ్య సలహాదారు ఆదిమానాల ఆంజనేయులు, సభ్యులుగడ్డం కృష్ణ, చైతన్య ,శ్రీను.బ్రహ్మచారి ,హరిబాబు, సత్యనారాయనాచారి, మంగయ్య, వెంకటేశ్వర్లు,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్దులకు శుభాకాంక్షలు యం,ఎన్ ఆర్,ఫౌండేషన్ మంద నరేందర్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా

నేటి నుండి పరీక్షలుఇంటర్మీడియట్ ప్రధమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈరోజు అనగా బుధవారం నుండి జరగనున్నాయి.మొదట బుధవారంతో ప్రధమ, గురువారంతో ద్వితీయ సంవత్సర సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్నాయి.పరీక్షలు దాదాపు రెండు సంవత్సరాలుగా కష్టపడి చదవిన ద్వితీయ సంవత్సర విద్యార్దులు,ఒక సంవత్సర కాలం నుండి సిద్దమవుతున్న ప్రధమ సంవత్సర విద్యార్దులు పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానుమంద నరేందర్ రెడ్డి యం ఎన్ ఆర్ ఫౌండేషన్

# ప్రతి ఇంట కాంగ్రెస్ పాలనలో సంతోషాలే

## -ఇచ్చిన మాట నిలబెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగాప్రతి ఇంట గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ ,మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు .మరో రెండు పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు ప్రారంభించారని అన్నారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడి పై భారాన్ని వేసాయి అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు.





త్వరలోనే రైతు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని అన్నారు.

# సిపిఐఎం ఎల్ ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయాలని పోస్టరావిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

హిందూత్వ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిల భారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని, దీనిలో మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థల ఐక్య మహాసభ ఒక ముందడుగు అని, భవిష్యత్తులో మరింత బలపడి ఒక శక్తివంతమైన ఎక్కువ కంపాటిగా ఆర్భవిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు అన్నారు.

2024మార్చి 3,4,5ఖమ్మంలో జరిగే సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఆలిండియా యూనిటీ మహాసభలను,3న బహిరంగసభ, ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ, మధిర లో పోస్టరావిష్కరణ చేశారు . ఈ సందర్భంగా కె నాగేశ్వరరావు కె అర్జున్ రావు ప్రసంగిస్తూ, నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరా డటానికి దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైద్ధాంతిక,రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఇండియా మార్క్ నాజీ శక్తుల్ని తుత్తునియలు చేయడానికి ముందుకు రావాలని పాసిస్ట్ వ్యతిరేక వ్యతిరేక శక్తులకు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులకు వారు విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీలైతే బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ ని చేయడానికి పట్టుదలతో ఉన్నారో అటువంటి శక్తులను ఉద్యమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఐక్యంద్వారా నిలువరిస్తుందని వారు అన్నారు. ఈ పోరాటాలు నయాబజార్



వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలతో విడదీయరాన్ని సంబంధాన్ని కలిగి ఉంటాయని ఈ పోరాటాల విజయాలే ప్రజాస్వామ్యత స్వతంత్ర సంపన్నవంతమైన సోషలిస్టు ఇండియాకు మార్గం సుగమం చేస్తాయని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కె నాగేశ్వరావు( సిపిఐ ఎంఎల్ ప్రజాపందా చింతకాని మండల కార్యదర్శి )కె అర్జున్ రావు( సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ వైరాడివిజన్ కార్యదర్శి )ఇరుగు పుల్లారావు (ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి ) కామా శ్రీహరి, దేవా, మరియమ్మ,కిరణ్,పరుశరామ్, మహేష్, వంశీ, ఆదాం పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి నారబోయిన సంధ్య ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల సేవాదళ్ అధ్యక్షులు ఆదూరు శ్రీనివాస్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ బుచ్చిరెడ్డిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు సంపసాల రామకృష్ణ మహదేవపురం గ్రామ శాఖ అధ్యక్షులు వరదబోయిన మురళి పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఉంటా



### మృతుడి కుటుంబానికి కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఆర్థిక సహాయం...

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు.ఈ విషయం ట్రస్ట్ సభ్యుల ద్వారా తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచుల ద్వార ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు.నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, నరేష్,మల్లయ్య, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ఉన్నారు.

## ఆకట్టుకున్న గురుదేవ్ స్కూల్ విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా చర్ల మండల గురుదేవ్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను,శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసి ప్రోత్సహించే ఉద్దేశంతో గురుదేవ్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వయంగా తయారుచేసిన 116 ప్రాజెక్టు మెడల్స్ ఆకట్టుకునేలా ఉండడంతో పాటు పిల్లలు వాటి గురించి వివరించిన విధానం అద్భుతంగా ఉందని సైన్స్ ఫెయిర్ సందర్శించిన ప్రధానోపాధ్యాయులు గిరి. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం నిర్వహించిన సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులను పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిరి, పిటి సార్ సుధాకర్.సిహెచ్.స్వాతి.వి.రజని.ఏం విజయరాణి.సిహెచ్ సరిత.బి మౌనిక. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సి జీవితానికి భరోసాగా ఉంటా ఎంపి మాలోత్ కవిత



ప్రజా గొంతుక/ కేసముద్రం /ఫిబ్రవరి /28

హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు ప్రిన్సి కి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపి కవిత ,హీమోపిలియా స్పెషలిస్ట్ డాక్టర్ రమణ గారిని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ప్రిన్సి అనుకోకుండా వాంతులు కావడంతో వెంటనే మహబూబాబాద్ లోని ప్రైవేట్ చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ విషయము సీరియస్ గా ఉందని చెప్పగా వరంగల్ లోని చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉందని చెప్పగా అక్కడ నుండి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని లిటిల్ స్టార్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా అక్కడ ప్రస్తుతం హీమోఫిలయా వ్యాధితో ఇబ్బంది పడుతుందని డాక్టర్లు నిర్ధారించారు. తద్వారా పాపకి రోజుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవసరం పడుతుందని వాట్సాప్ మీడియా ద్వారా మరియు గ్రామంలోని పలువురు ద్వారా విషయం తెలుసుకున్న మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు కవిత ప్రిన్సి దగ్గరికి వెళ్లి వారి తండ్రి నరేష్ తో మాట్లాడి ప్రిన్సి కి ఎటువంటి ఆపద కలగకుండా నేను దగ్గరుండి చూసుకుంటానని ఆమె కు అవసరపడు తక్షణ ఖర్చులకోసం 20000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా డాక్టర్ రమణ గారితో మాట్లాడి ఎటువంటి ప్రాణాపాయ స్థితి కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .ఇంకా మెరుగైన సౌకర్యం కోసం ఎంపి కవిత తన పిఏ ను అక్కడే ఉంచి నీలోఫర్ ఆసుపత్రి కి పంపిస్తున్నారు.ఈ సందర్భంగా ఆపదలో వచ్చిన కవితమ్మకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని పెన్సి తండ్రి నరేష్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతా భావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా అర్పనపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక కృత్షతలు తెలియజేసి మాకు ఎల్లప్పుడూ మాకిలాగే అండగా ఉండాలని కోరారు.

## నేటి విజ్ఞానమే రేపటి సాంకేతికతకు మూలం

ఎంఈఓ శంకర్ రాథోడ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



నేటి విజ్ఞానమే రేపటి సాంకేతికతకు మూలం అని భరత్ నగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు బుధవారం నాడు ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ ప్రసంగిస్తూ... విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని వారి,వారి ప్రతిభలను బయటికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇలాంటి వేదికలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సైన్స్ డే కన్వీనర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అన్ని రకాల క్రియలను అలవర్చుకోవాలని సైన్స్ ఫెయిర్ యొక్క ప్రాధాన్యతను సంపూర్ణంగా తెలుసుకొని విజ్ఞానవంతులుగా తయారు కావాలని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుమారు 70 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు అందులో మొదటి బహుమతి పవనశక్తి రెండవ బహుమతి జీర్ణ వ్యవస్థ మోడల్ తృతీయ బహుమతి చంద్రయాన్- 3 ఎన్నిక కాబడ్డాయి కార్యక్రమానికి స్థానిక వైద్యులు డాక్టర్ శివానంద ప్రత్యేక అతిధులుగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మశ్రీ శైలజ రాజశేఖర్ రావు శ్రీను నాయుడు, విష్ణువర్ధన్, సువర్ణ వనజ, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు వివిధ వంటకాలు చేసి అందరిని సంతృప్తి పరిచారు విద్యార్థులంతా అత్యంత ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో వచ్చిన అతిథులను అధ్యాపక బృందాన్ని ఆనందింపజేశారు.

# ఈ ఆస్పత్రిలో డాక్టర్లు సమయానికి రారు..

**-అంతేకాదు వాళ్లు రాసిన మందులు ఎక్కడా దొరకవంట !**
**-చుట్టపుచూపుల వస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన రోగులు తమ రోగాన్ని నయం చేసుకుందామని తీరా ప్రభుత్వాస్పత్రికి వస్తే సమయానికి వైద్యులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంది. పేరుకే 24 గంటలు పనిచేయు ప్రసూతి కేంద్రం అని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్ప ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడంలో మాత్రం శూన్యం. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తుంటే ప్రభుత్వ వైద్యాధికారులు అందుకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డాక్టర్లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే 24 గంటలు పనిచేయాల్సిన వైద్యులు సమయపాలన పాటించకుండా,ప్రజలకు అందుబాటులో రాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్ ఇష్టం వచ్చిన రీతిలో ఆస్పత్రికి వస్తున్నారని ఇక్కడి రోగులు ఆరోపిస్తున్నారు. వారానికి ఒకటి, రెండుసార్లు చుట్టపుచూపుల వస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తూ పట్టించుకోవడం లేదని రోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు వారి వ్యయ ప్రయాసాలను లెక్కచేయకుండా తీరా ఆసుపత్రికి వస్తే వైద్యులు అందుబాటులో లేకపోవటడంతో, పడిగాపులు కాస్తూ ఇంకా రాకపోవడంతో వెనుదిరిగిపోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ తప్పిదారి డాక్టర్ వచ్చినా రాసి ఇచ్చిన చీటి ప్రకారం మందులు దొరకక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారి పట్ల కర్కశంగా మాట్లాడుతూ విస్మయానికి గురిచేస్తున్నారని గోడును వెలిబుచ్చారు. కాగా ఆస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లకు, సిబ్బందికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అట్టి ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రోగులకు సరైన మందులు, వైద్యం అందించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓదెల పాఠశాలలో వైజ్ఞానిక దినోత్సవం వేడుకలు...

ప్రజా గొంతుక ఓదెల :






జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో వి పద్మ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జాతీయ వైజ్ఞానిక దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల తహసీల్దార్ యాకన్న హాజరై వేడుకలను ప్రారంభించారు మొదటగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు నేషనల్ గ్రీన్ కోర్ టీం ను ఏర్పాటుఏర్పాటు చేసి విద్యార్థులను లోగోస్ క్యాప్స్ తో అలంకరించారు పాఠశాలలో బయాలజీ ఫిజికల్ సైన్స్ ల్యాబ్ లను ఓపెనింగ్ చేశారు సైన్స్ లో విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన ఎగ్జిబిట్లను చూసి అభినందించి వారిని ప్రోత్సహించారు పోషకాల చెట్టు గుండె రక్త ప్రసరణ మార్గాలు మరియు మురికి నీటిని శుభ్రం చేసే విధానం ప్రత్యక్షంగా చూశారు జీవశాస్త్ర ఉపాధ్యాయులు ప్రదర్శించిన మేక గుండె ఊపిరితిత్తులు మూత్రపిండాలు డిసెక్షన్ చేసిన విధానాన్ని చూసి ప్రోత్సహించారు అనంతరం వివిధ ఎగ్జిబిట్ లను తిలకించారు టెలిస్కోప్ ద్వారా వస్తువులను చూసే విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన వక్తృత్వం సైన్స్ విషయాలపై క్విజ్ మరియు ఉత్తమ ఎగ్జిబిట్లకు బహుమతులు అందజేశారు రామన్ ఎఫెక్ట్ గురించి హెచ్ఎం పద్మ వివరించారు ఎమ్మార్వో పదవ తరగతి విద్యార్థుల గురించి మాట్లాడుతూ,, అందరూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పొందాలని తెలియజేశారు విద్యార్థులు విటమిన్స్ స్కిప్ట్ ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యోదయా పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకా రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేశారు వాటిని చూస్తే పిల్లలకు సైన్స్ పట్ల ఎంత ప్రతిభ ఉందో కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయా నీ .వారిలోని సృజనాత్మకతకు అర్థం పట్టినట్లుగా ఉన్నాయని ఎగ్జి బిట్స్ విద్యార్థిని విద్యార్థులందరూ మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని పెంచుకొని. సీ రా మన్, ను ఆదర్శంగా తీసుకొని గొప్ప జ్ఞానవంతులు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,చల్లా నాగార్జున రెడ్డి , తెలిపారు విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించి ఉత్సాహ పరిచిన సైన్స్ ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా అభినందించారు సైన్స్ డే కీ వచ్చిన ఎగ్జిబిట్స్ అన్నింటినీ పాఠశాల విద్యార్థులంతా చాలా కుతూహలంతో వీక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ,కరస్పాండెంట్ చల్లపారిజాతం , పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బి.రంజిత్, ఎండి యాకూబ్ పాష, ఎం.మల్లేశం, మరియు ఉపాధ్యాయిని.ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మంతిని మున్సిపల్ చైర్ పర్సన్ తొలిసారి దళిత మహిళకు దక్కేనా?

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 28



ఫిబ్రవరి 16వ తారీకు మంథని మున్సిపాలిటీ లో చైర్పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కొత్త చైర్ పర్సన్ ను మంతెన మున్సిపాలిటీకి ఎన్నుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ నుండి హస్తం గూటికి చేరిన దళిత కౌన్సిలర్ నక్క నాగేంద్ర పేరు ప్రముఖంగా వినబడుతుంది దీనికి కారణం పుట్ట మధు ఎత్తుకున్న బహుజన వాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే తప్పకుండా చైర్ పర్సన్ పదవి దళిత మహిళకు కేటాయించాలని అధిష్టానం యోచిస్తుందని ప్రముఖంగా వినబడుతుంది. ఇంతకుముందు వార్డ్ మెంబర్ మరియు ప్రస్తుతం కౌన్సిలర్ గా ఉండి ప్రతి ఎలక్షన్స్ లో పుట్టమదుకు మంతని మునిసిపాలిటీలో అత్యధిక మెజారిటీ రావడంలో కీలకపాత్ర పోషించిన నాగేంద్ర -శంకర్ ను చైర్పర్సన్ చేయడం ద్వారా దళిత సామాజిక వర్గానికి దగ్గరగా అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అలాగే చాలా కాలం నుండి శ్రీధర్ బాబుకు సన్నిహితంగా ఉన్నటువంటి పెంద్రు సురేష్ -రమాదేవి, మరియు,మాజీ చైర్పర్సన్ సామాజిక వర్గానికి చెందినటువంటి కొట్టే పద్మ -రమేష్ ,గౌడ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేముల లక్ష్మి-సమ్మయ్య,కూడా చైర్ పర్సన్ బరిలో ఉన్నట్టుగా తెలుస్తుంది, ఏది ఏమైనా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికి అందుతాయో వేచి చూడాల్సిందే

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

పెద్దవంగర ఫిబ్రవరి 28(ప్రజా గొంతుక )



జడ్.పి.హెచ్.ఎస్ పెద్దవంగర పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పిల్లలు సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ ఆఫీసర్ మరియు పెద్దవంగర ప్రత్యేక అధికారి అయినా సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి పిల్లలు తయారు చేసిన ఎగ్జిబిట్స్ చూసి వారిని అభినందించడం జరిగింది దాదాపుగా మొత్తం 60 ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరిగింది ఇందులో కొన్ని బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేయడం మరియు రాకెట్ ప్రయోగం మరియు రోబో లాంటి ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుధవారం శ్రీనివాస్ మరియు సైన్స్ టీచర్ శ్రీధర్ హైమ కరుణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు

రాజలింగం,సదయ్య, అంజయ్య,తకీ పాషా, యాకన్న,గౌరీశంకర్ సువర్ణ, విజయ్,వెంకన్న షౌకత్ అలీ,శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి స్కూల్లో సైన్స్ డే ..సైన్స్ టీచర్లకు సన్మానం.



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 28 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ పట్టణంలోని గాయత్రి స్కూల్ లో గాంధీ గ్లోబల్ జ్ఞాని ప్రతిష్టాను వారిచే సైన్స్ టీచర్లకు.సన్మానం. చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు వారిని తయారు చేస్తున్న ఉపాధ్యాయులని సాంబశివుడిని కళ్యాణి, చైతన్య

సంధ్య .టీచర్స్ .సన్మానించినందుకు. ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ వెంక రెడ్డి , ప్రిన్సిపల్ అనురాధ, కొంతం బిక్షపతి, పడమటి మురలీధర్ రెడ్డి, భీమిడి కవిత. తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల స్వపరిపాలనా దినోత్సవం..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..మండలంలోని

పోచంపల్లి హైస్కూల్లో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా నిఖిలాచారి, నల్లగొండ ఎంపీగా డి. శివాజీ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గణేష్ ,జిల్లా కలెక్టర్ గా బి.స్వప్న, హెచ్.ఎమ్ గా లక్ష్మీ ప్రియ, కలెక్టర్ గా స్వప్న, డీఈఓ గా కె.ఝాన్సీ, వివిధ హోదాలలో పాల్గొన్నారు. తదనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులు వివిధ హోదాలలో తాము ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుకె.గణేష్,ఉపాధ్యాయులు కె.రామాచారి, ఎ.వెంకటయ్య,ఎం. సుజాత,టి.శ్రీనివాస్ రెడ్డి, ఎం.రామకృష్ణ,ఎం.వి. సుధీర్ బాబు, సూర్యనారాయణ,పుష్పలత పాల్గొన్నారు. స్థానిక గ్రంథాలయ నిర్వహకుడు వేముల శేఖర్ ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

## మానవ సేవే మాధవ సేవ”
## -సేవాతత్పరుడు బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నేనున్నానంటూ భరోసా కల్పించడం మనోధైర్యం అండగా వుంటా అన్నివిధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండలం,పలుగు తండా గ్రామంలోని గిరిజన కులస్తులు అయినటువంటి పానుగోతు మంగ్తా నాయక్ వయస్సు

70 సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ వారు అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.

సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది.దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు నలుగురిని ఆదరిద్దాం అనే సద్దేశంతొ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర
ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



బెంగళూరులో ఉంటున్న ప్రవీణ్ చాట్ల సుస్మిత చాట్ల మరియు ఆనందిత చాట్ల వారి కుటుంబంలో జరిగిన దేవుని చేసిన మేలులు కొరకు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు ఒకరోజు పూర్తి భోజనమును అన్న వితరణ చేసినారు.ప్రవీణ్ చాట్ల దేవుడు మీకు చేసిన మేలుల కొరకు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున మీకు మంచి ఆరోగ్యం,మీ కుటుంబంలో ఎన్నో మంచి అద్భుత కార్యములు జరగాలని మరియు మీరు చేసే ఉద్యోగాలలో పదోన్నతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాము.ప్రవీణ్ చాట్ల సుస్మిత చాట్ల మరియు ఆనందిత చాట్ల మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం,మధిర. 8328226423.

## చెనుగొనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

చెనుగొనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో సైన్స్ ప్రయోగాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ డే కు గల విశిష్టతను ప్రధానోపాధ్యాయురాలుఉమాదేవి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రరంలో ఉపాధ్యాయులు రవికృష్ణ, బాలరాజు,రామన్ గౌడ్,తన్వీర్ అహ్మద్, సురేందర్ రావు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ



ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని గోర్లఖాన్ దొడ్డి, ఆలూరు, ముచ్చోనిపల్లి,ధరూర్ మండల పరిధిలోని మర్లబీడ్,గద్వాల పట్టణంలోని ఇండియన్ పంక్షన్ హాల్, మల్దకల్ మండలం అమరావాయి,సద్దనోముపల్లి, మల్దకల్ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,జమ్మిచేడు ఆనంద్, రామకృష్ణ,రాఘవేంద్ర రెడ్డి,ఈశ్వర్,పులిపాటి వేంకటేష్, తిరుమల్,ధోని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## చిల్కనగర్ చౌరస్తాలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపదాస్ మున్సి దిష్టిబొమ్మ దహనం



ప్రజా గొంతుక/ఉప్పల్ ప్రతినిది:

బిజెపి చిల్కనగర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపదాస్ మున్సి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని బయటకు తీసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఏన్వీఎస్ఎస్ ప్రభాకర్ మీద పరువు నష్టం దావా వేస్తామని దీపదాస్ మున్సి మాట్లాలిని ఖండిస్తూ వారి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు ఉప్పల్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, గొనే శ్రీకాంత్ ముదిరాజ్.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కెరాఫ్ అడ్రస్ అని వారు అధికారంలో ఉన్నప్పుడు దేన్ని వదలకుండా నెల నుంచి అకాశం వరకు అవినీతి చేశారని మా బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ అవినీతి ప్రశ్నసే పరువునష్టం దావా కేసు వేస్తామని బెదిరిఇస్తే మీ బెదిరింపులకు భయపడేదిలేదని కాంగ్రెస్ పార్టీ చేసే అవినీతిని ప్రశ్నిస్తాం ప్రజల ముందు పెడతామని అని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ వ్కెద్యుల వీరారెడ్డి, ఎలగోని ప్రకాష్ గౌడ్, పారుపాటి రాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్ బిజైవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ సంపత్, గొరిగె వేంకటేష్, శ్రీనివాస్ చారి, సుదర్శన్ రెడ్డి, కాసుల రామకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్ షోషల్ మీడియా ఇంచార్జీ నాంపెల్లి అశోక్, రాచకొండ శివ కుమార్, వినయ్ రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మంటపం నందు జరుగుతున్న బొర్రా ప్రవలిక, గోపి మనోజ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో యన్నం కోటేశ్వరరావు, పి ఏ సి ఎస్ చైర్మన్ కటికల సీతరామిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలను అందిస్తూ....

- -శాసన సభ సభ్యునిగా పట్టాభిషేకం...
- - డాక్టరేట్ పట్టాను పొంది రాజకీయాల్లోకి రావడం సంతోషం
- - యువ ఎమ్మెల్యేగా గెలుపొందడం రాష్ట్రమే గర్వపడ్డది
- - ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా విస్తృతంగా సేవలందించాలి
- - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్
- - రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ ప్రజా గొంతుక న్యూస్

సమస్యలకు. బాధ్యతలకు... చేయూతకు... నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా జవాబుదారీ గా పనిచేయాలని... రాజకీయ భవిష్యత్ ఉజ్వలమైన భవిష్యత్ గా ఎదగడమే కాకుండా సమాజంలో ఉన్నతమైన స్థానంతో పాటు మంచి పేరు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ అన్నారు. బుధవారం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను రాజ్ భవన్ కు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ మాట్లాడుతూ డాక్టరేట్ పట్టాను పొందడమే కాకుండా డాక్టరేట్ వృత్తిని వదిలేసి ప్రజలకు సేవలందించేందుకు తీసుకున్న రాజకీయ నిర్ణయం శుభసూచకం అని అన్నారు. అంతే కాకుండా తక్కువ సమయంలోనే ప్రజల్లోకి ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు చేసిన కృషి అంతా ఇంతా కాదని అన్నారు. మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలే మీ నియోజక వర్గ ప్రజల మనసులను దోచుకుందని అన్నారు. యువ ఎమ్మెల్యేగా నీవు



గెలుపొందడం చాలా సంతోషకరంగా ఉందని, మీ ఉజ్వలమైన భవిష్యత్ కు నావంతు సహాయసాకారాలు అందిస్తానని గవర్నర్ తెలిపారు. రాజకీయ భవిష్యత్ కల్గిన నీకు... ప్రజల అభిమానంతో నిండూనూరేళ్ళు ఆరోగ్యంగా ఉండేందుకు ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని అన్నారు. అంతే కాకుండా ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింతగా సేవలందించాలని ఆమె కోరారు.

# సైన్స్ తోనే దేశం పురోగమిస్తుంది

ప్రజాగొంతుక/హుజురాబాద్లిజమ్మికుంట

దేశం సైన్స్ తోనే పురోగమిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్ అన్నారు.జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో బుధవారం నాడు సైన్స్ డిపార్ట్మెంట్ వారు నోబెల్ అవార్డు గ్రహీత సి.వి. రామన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని దానికి కారణం సైన్స్ అని వారు కొనియాడారు. పరమాణువు నుండి బ్రహ్మాండం వరకు ప్రతి చోట సైన్స్ దాగి ఉందని, విద్యార్థులు నిశితంగా పరిశీలన చేసి ప్రశ్నించేతత్వం ఏర్పాటు చేసుకుంటే సైన్స్ రంగంలో రాణించగలుగుతారని వారు అన్నారు. రసాయన శాస్త్రాధ్యాపకులు ఎడమ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అంటే భౌతికంగా నిరూపించబడేదని కావున విద్యార్థులు మూఢవిశ్వాసాలను విడనాడాలని, గుడ్డిగా దేనిని నమ్మరాదు అని ప్రాచీన కాలం నుంచి కంప్యూటర్ యుగం వరకు సైన్స్ దాగి ఉందని

సరైన విద్య లేక ఆనాటి ప్రజలకు అది సైన్స్ తెలియలేదు.ఆధునిక కాలంలో సైన్స్ పట్ల అవగాహన పెరిగి సైన్స్ వలనే ఈ ప్రపంచం అభివృద్ధి చెందుతుందని అందువల్ల సైన్స్ కు బాగా ప్రాధాన్యత పెరిగిందని వారన్నారు. ఆధునిక కాలంలో ప్రపంచంలో కృత్రిమ మేథ ద్వారా సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయని అందువలన విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల లైబ్రేరియన్ ఎ. భీమారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క సైన్స్ నినాదం

"వికసిత భారత్ సాంకేతిక స్వయం సమృద్ధి"అని భారతదేశం సాంకేతిక రంగంలో ఇతర దేశాల మీద ఆధారపడకుండా సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తుందని, చంద్రయాన్ ప్రయోగం ద్వారా చంద్రమండలం దక్షిణ ధ్రువానికి చేరిన మొదటి దేశంగా కీర్తిగడించిందని, 2025లో ప్రయోగించే గగనయాన్ ప్రయోగంలో సాంకేతికంగా ఏ దేశం




మీద ఆధారపడకుండా సొంత సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అంతరిక్షానికి మన వ్యోమగాములను పంపుతున్నారని అందువల్ల దేశం అగ్రదేశాల సరసన నిలబడుతుందని అందువలన విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి దేశాన్ని అభ్యుదయ మార్గంలో పయనించాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ కు సంబంధించిన అనేక విషయాల మీద సైన్స్ అధ్యాపకులు వి .స్వరూప రాణి, డాక్టర్ టి. శ్రీలత, ఎన్. మమత, ఎల్. రవీందర్, రమేష్, అరుణ్, ప్రశాంత్, రవి ప్రకాష్, డాక్టర్. ఎం బడి రవి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. రామ్మోహన రావు, రేణ ఈశ్వరయ్య, డాక్టర్ బి.సువర్ణ, టీఎస్ కె సి మెంటర్ ఆర్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలు విద్యార్థులను ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు అని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ప్రశ్నించారు స్పందించిన అధికారి బుధవారం రోజుజిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని313 మంది విద్యార్థులు గైర్హాజరైన అయినట్లు తెలిపారు చిత్రంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా ఇంటర్నెట్ నోడల్ అధికారి మద్దిలేటి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సిసి



తిలక్ రెడ్డి తదితరులు ఉన్నారు

# పడకేసిన పారిశుధ్యం

రోడ్లపై ఏరులై పారుతున్న మురుగునీరు

గ్రామాల్లో దోమల బెడద పలుమార్లు విన్నవించిన స్పందించని అధికారులు

**కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ (ఘంటసాల): వికారాబాద్ జిల్లా**

కులకచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో దోమల బెడదతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు మారుతున్నారు కానీ గ్రామాలలో ఉన్న సమస్యలు మాత్రం ఏ మాత్రం మారడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా చెత్త సేకరణకు వచ్చే ట్రాక్టర్లు కూడా వారానికి మూడు నాలుగు రోజులకొకసారి రావడంతో గ్రామాలలో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని వాపోతున్నారు.ముఖ్యంగా రోడ్లమీద ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దోమల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ కూడా అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దోమల బెడద ఉందని తెలిసి కూడా ఇంటింటికి దోమల స్ప్రే చేయడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజల సమస్యలపై నాయకులకు అధికారులకు ఎలాంటి పట్టింపు ఉండడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రతి గ్రామంలో దోమల స్ప్రే కానీ ఫాగింగ్ కానీ చేసి ప్రజలను దోమల బెడద నుంచి మరియు విష జ్వరాల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. వెంటాడుతున్న విష జ్వరాలు దోమల సమస్య వల్ల కులకచర్ల మండల పరిధిలోని ముఖ్యంగా పుట్ట పహాడ్,అంతారం,ఘనాపూర్, సాల్వీడు,చల్లాపూర్ ఆయా గ్రామాలలో ప్రజలు తీవ్ర విష జ్వరాలకు గురవుతున్నారు. సాయంత్రం అయితే చాలు దోమల బెడద తీవ్రంగా ఉంటుందని ఆయా గ్రామాలలో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాలలో దోమల బెడదకు టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ పలు వ్యాధులతో ఆస్పత్రుల పాలవుతున్నామని



భయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మా వెనుక ఎవరూ లేరు

## -కడుపు కాలి రోడ్ ఎక్కినం

-మాపై బురద జల్లే నాయకులారా ఖబర్దార్

-వివిధ రాజకీయాల్లో పార్టీల్లో ఉన్న దళిత నాయకులంతా ఏకం కావాలని పిలుపు..

-దళిత బంధు సాధన కమిటీ,

ప్రజాగొంతుక/హుజూరాబాద్

జమ్మికుంట, దళిత బంధు సాధన కమిటీ నాయకులు జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులైన తాము రెండో విడత దళిత బంధు సాధనకై ప్రజావాణిలో కలెక్టర్ కు దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లగా అక్కడికి నాయకులు తప్పుడు సమాచారం ఇచ్చి తమను అక్రమంగా అరెస్టు చేసి కనీసం మహిళను వృద్ధులను చూడకుండా సి టి ఎస్ కు తరలించారు. తమకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని కానీ స్థానిక ఎమ్మెల్యే మద్దతు ఉందని దుష్ప్రచారం చేస్తున్నారు, ఖబడ్దార్ దుష్ప్రచారం చేసే నాయకులారా మీ వైఖరి మార్చుకోకుంటే మీ ఇళ్లను ముట్టడిస్తాం అన్నారు. దళిత రెండవ విడత బంధు మంజూరు చేయకుంటే వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే ఏ నాయకుడిని పొలిమేర దాటి తమ గ్రామాల్లోకి తిరగనివ్వమని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీలో ఉన్న దళిత నాయకులు పార్టీ జెండాలు పక్కనపెట్టి తమ దళిత జాతి పక్షాన నిలబడాలని కోరారు.

ఖబర్దార్ పత్తి కృష్ణారెడ్డి..




గతంలో ఎమ్మెల్సీ దళిత బందు రెండో విడత ఆపాదని తమకు ఎమ్మెల్యే మద్దతు ఉందని మాపై బురదల చల్లె బదులు ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది మీరు మాకు న్యాయం చేస్తే మేము మీకు మద్దతిస్తాం అంతేకానీ మాపై అవాకులు సేవకులు పేరుతో మాత్రం నీ ఇల్లు ముట్టడిస్తాం అని హెచ్చరించారు. పత్తి కృష్ణారెడ్డి నువ్వు నోరు అదుపులో పెట్టుకోవాలి, నీ ఉనికిని చాటుకునేందుకు మమ్ములను వాడుకోవద్దు అని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ మంద రాజేష్ కోలుగూరి నరేష్ రామంచ రాకేష్ అకినపల్లి ఆకాష్ దసరాపు నాగరాజు కోర్రి సతీష్ రక్షిత్ పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లాకి నూతన కలెక్టర్ గా వచ్చిన రిజ్వాన్ భాష షైక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలకడంతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సి.ఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని ముఖ్యమంత్రి ఫోటో ని జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అందించారు.ఈ సందర్బంగా అబిగౌడ్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ కి స్వాగతం తెలుపుతూ ప్రజలకోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కోరారు.ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యం చేస్తే కాంగ్రేస్ పార్టీ నాయకులు చొరవ తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజలకి అందేలా చూడడం మన బాధ్యత అన్నారు.దానితో పాటు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని కోరుతున్నాం అన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావొస్తున్న ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టకపోవడం మీద దృష్టి పెట్టి అన్ని కార్యాలయాల్లో ఫోటో ఏర్పాటు చేసేలా చూడాలని కోరామన్నారు.ఈ విషయం మీద తక్షణమే స్పందించి ఏర్పాటు చెపిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీనియర్ నాయకులు గుగులోత్ రాజేందర్ నాయక్,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు అరవింద్



రెడ్డి,కార్తీక్,ప్రేమ్,ధీరజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

-ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి

ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:

సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టార్ హరికోట్ల రవి అన్నారు.సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను హరికోట్ల రవి ఆవిష్కరించారు.ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు,సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది.దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత



ఎంతో ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి,అక్కెల్లి పవన్ కళ్యాణ్,మంద ప్రవీణ్,కాశిపాక సుష్మిత,సురేష్,మనోజ్, అరుణ్ కుమార్,సిలువేరు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



మనోహరాబాద్ 28ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ టీచర్లు శివ నర్సింలు,రాఘవేందర్,భాగ్య లక్ష్మీల అధ్వర్యంలో బుధవారం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించినట్లు వారు తెలిపారు.100 కు పైగా ఎగ్జిబిట్స్ ను తయారు చేయగా,అందులో తక్కువ ఖర్చు,స్వంత ఆలోచనలతో 8వ తరగతి విద్యార్థి సాత్విక్ తయారు చేసిన సోలార్ ఎయిర్ కూలర్,అలాగే చరణ్,రితేష్ లు తయారు చేసిన పనిచేసే జేసీబీలు అందరిని ఆకర్షించాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు.సివి రామన్, శ్రీనివాస రామానుజన్,అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు.అలాగే విద్యార్థులు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన ట్రాఫిక్ ఎస్ఐ కి.సీఐ కి సన్మానం





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం

ట్రాఫిక్ ఎస్ఐగా మధు ప్రసాద్ ని మరియు భద్రాచల పట్టణ సీఐగా పదవి బాధ్యతలు తీసుకున్న రాయల వెంకటేశ్వర్లు.పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ నీఅంబేద్కర్ ప్రెస్ క్లబ్ సభ్యులుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ట్రాఫిక్ సమస్యల గురించి సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యల పట్ల ప్రజల దృష్టికి తీసుకువెళ్ళే బాధ్యత పాత్రికేయులకు ఉందని, ప్రజలకి అవగాహన కల్పించాలన్నారు. భద్రాచల పట్టణ సీఐ మాట్లాడుతూ పాత్రికేయులకు. పోలీస్ శాఖకు అవినాభావ సంబంధం కలిగి ఉండాలని ప్రజలకు పోలీస్ శాఖకు వారధిగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అంబేద్కర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహిసాక్షి రామాచారి, జనరల్ సెక్రెటరీ రామలింగేశ్వరరావు, పవన్, సెక్రెటరీ ప్రవీణ్.కోశాధికారి పి. రవీంద్ర, సభ్యులు అహ్మద్, పిరవికుమార్, సాయి పవన్. వలబోజు సుదర్శనచారి తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలు పరీక్షలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

పరీక్షలు ఉన్నాయని భయపడకు,
చదవలేనని ఆందోళన చెందకు,
విజయం సాధిస్తానని బలంగా నమ్ము,
శ్రద్ధగా చదువుతూ,ప్రశాంతంగా
ఉండు,ప్రథమ స్థానంలో పాస్
అవుతానని గట్టిగా నమ్ము,
నీ నమ్మకమే నిన్ను గెలిపిస్తుంది,
అధైర్య పడకు ఆందోళన చెందకు,
నిన్ను నీవు బలవంతుడిగా మార్చుకో,
భయమన్నది నీ మనస్సులోకి
రానివ్వకు,
శ్రద్ధగా,ఓర్పుతో ప్రణాళికతో చదువు,
గెలుపే లక్ష్యంగా చక్కని ప్రణాళికలు
వేసుకో,
100శాతం విజయం నీ
సొంతమవుతుంది,
ఒకవేళ జరగరానిది జరిగితే,
పరీక్షలో ఫలితం వచ్చినా
!!రాకపోయినా!! ఆందోళన చెందకు,
ఫలితం రాకుంటే అధైర్య పడకు,
ఫలితం వస్తే అతిగా ఉప్పొంగిపోకు,
గెలుపోటములను సమానంగా
స్వీకరించు,
అందుకే ఓ విద్యార్థి ఓటమి బారిన
పడకు,
శ్రద్ధతో చదువుకై నిత్యం శ్రమించు,
గట్టి సంకల్పంతో ముందుకు సాగు,
ఫలితం దక్కే వరకు విశ్రమించకు,
ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైనా
భరించు,
నీ తల్లిదండ్రుల కష్టానికి ఫలితం
చూపించు
విద్యను బోధించిన నీ గురువులకు
విజయాన్ని అంకితం ఇవ్వు ఓ
విద్యార్థి

## ఇంటర్ మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజా గొంతుక ప్రతినిథి/జనగామ:

బుదవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళని జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాషా షేక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,జిల్లాలో మొత్తం (18) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం కలిపి (9140) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు పరీక్షా కేంద్రాలలో విద్యుత్,త్రాగునీరు, మరుగుదొడ్లు,హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.స్క్రైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నాడు.పరీక్షల సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లకు గురి కాకుండా ఉండేందుకు టెలి మానస్ అనే (14416) టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు అందులో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిపుణులు అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్,సెంటర్ ఇన్చార్జి సిపిఓ ఇస్మాయిల్,కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రాంతీయ చైర్మన్ ఇంటర్నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డ్ అందుకున్న గంగిశెట్టి ప్రమోద్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

స్థానిక లయన్స్ భవన్ హన్మకొండ లో జరిగిన 2022-23 సంవత్సరములో వివిధ రకాలుగా చేసిన సేవలకు గుర్తింపుగా జనగామ కు చెందిన ప్రాంతీయ చైర్మెన్ డా.గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కు ఉత్తమ ప్రాంతీయ చైర్మన్ ఇంటర్నేషనల్ ఎక్స్లెన్స్ అవార్డ్ అందుకున్నారు.ముఖ్య అతిధి జి.ఏ.టి ఏరియా లీడర్ దీపక్ బట్టచర్జి మరియు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్ తీసుకోవడము చాలా ఆనందముగా ఉందని మరియు నాకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.ఈ కార్య క్రమములో జిల్లా గవర్నర్ కన్న పరుష రాములు,వెంకటేశ్వర రావు,విద్యాసాగర్ రెడ్డి,చంద్రగిరి ప్రసాద్,రవీందర్,అల్లాడి ప్రభాకర్,కృష్ణ జీవన్ బజాజ్,కుర్రేముల యాదగిరి,పి.డి.జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో పేర్లు లేకున్న మార్పులు చేర్పులు ఉన్న ఫారం 17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ......

ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి జిల్లా కు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీలు. జడ్పీటీసీలు. మున్సిపల్ కౌన్సిలర్లు. శాసనసభ్యులు. పార్లమెంట్ సభ్యులు. ఇందులో ఓటర్లుగా ఉంటారని తెలిపారు. ఓటర్ జాబితా ఇవ్వడం జరిగిందని ఎవరైనా ఓటర్ జాబితాలో పేర్లు లేకున్న మార్పులు చేర్పులు ఉన్న ఫారం 17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందో అదేవిధంగా ప్రవర్తన నియమాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ను ఉంటుందని తెలియజేశారు. ప్రచారానికి సంబంధించి ఎటువంటి అనుమతులు కావాలన్నా అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఇస్తూ పారదర్శకంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వనపర్తి జిల్లా కు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వనపర్తి ఆర్డిఓ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ . ఆర్టీవో పద్మావతి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి కలెక్టర్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్. తాసిల్దార్ లు. కలెక్టర్ సీసీ తిలక్ రెడ్డి. వనపర్తి బిఆర్ఎస్ పార్టీ నుండి సయ్యద్ జమీల్. ఎంఐఎం పార్టీ నుండి ఎం ఏ రహీం. బిజెపి నుండి దాసోజు ప్రవీణ్. సిపిఎం నుండి మ%శీ%డ్ల రాజు. టిడిపి పార్టీ నుంచి ద్యార పోగు బాలరాజు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి నందిమల్ల త్రినాథ్. ఎస్ వేనా చారి. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

ప్రజాపాలనలో గ్యాస్ ధర రూ.500 రూపాయలకు సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వడంపై మర్రిగూడ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి చిత్రపటానికి మర్రిగూడ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలవేసి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ అధ్యక్షుడు రాందాసు శ్రీనివాసు, మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య,ఎలిమినేటి సత్తిరెడ్డి, ఈదరాములు, పగడాల చిన్న అంజయ్య,పంతంగి సుధాకర్, గ్యారే యాదయ్య, అశ్వత్ షాప్ శేషగిరి, పెద్ద అంజయ్య, నీల శంకర్, పొనుగోటి శేఖర్, ఒంపు యాదయ్య, పగడాల లింగయ్య,సిరిపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సద్దలోనిపల్లి కృష్ణస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

. గద్వాల నియోజకవర్గం, మల్దకల్ మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీకృష్ణ స్వామిని మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి వారితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించి మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం వారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో జరిగిన జమ్మిచేడు కుర్వ శ్రీనివాసులు కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, జములమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, నాగులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాభవన్ లో బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

వనపర్తి జిల్లా ప్రజల తరపున జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులకు శు భాకాంక్షలు తెలియజేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

ప్రజా గొంతుక దినపత్రిక:

కేంద్ర ప్రభుత్వ బిజెపి మాటలు నమ్మొద్దు,జీరో అకౌంట్ అని చెప్పి 15 లక్షలు వేస్తా అని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని నియమిస్తామని ఒక రూపాయి, కూడా ఇవ్వని అసమార్థత ప్రభుత్వం

ఆరు గ్యారెంటీలలో భాగంగా 500 కే సిలిండర్ 200 యూనిట్ల కరెంటు ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

విలేకరుల సమావేశంలో మాట్లాడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వనపర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ముద్దుబిడ్డ డాక్టర్ జి చిన్నారెడ్డి కి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గేకి యావత్ మంత్రి వర్గానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాసనసభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ డాక్టర్ జి చిన్నారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది, రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి భర్తీ చేస్తామని చెప్పి దేశయువతను మోసం చేసిందని, కులం మతం మత్తులో దింపుతూ యువతను పాడు చేస్తుందని తెలిపారు, రాహుల్ గాంధీ పైన సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, రేపు ప్రజాభవన్ లో డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్రప్రణాళికసంఘఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున రేపు అనగా 29 తేదీ హైదరాబాద్కు లోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే ప్రజా భవన్ కు తరలిరావాలని తెలిపారు అదేవిధంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన విభాగానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి సదస్సు హైదరాబాదులోని మల్లికా గార్డెన్ లో ప్రస్తుత ప్రజాప్రతినిధులు మాజీ



ప్రజాప్రతినిధులు జిల్లాకు వంద మంది చొప్పున తరలిరావాలని పిసిసి నుండి ఆదేశించడం జరిగింది మార్చ్ రెండవ తేదీన ఉదయం 10:00 నుండి సా 5:00 జరిగే ఈ సభకు ముఖ్యమంత్రి గారు కూడా హాజరవుతారు అని కచ్చితంగా ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య, వనపర్తి టౌన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ,మైనార్టీ సీనియర్ నాయకులు ఖముర్ మీయా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్,రాగి వేణు, మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ,పెంటన్న, భాస్కర్, రిటర్మెంట్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వేణచారి,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎంకజానంపేట నాగరాజు, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాగి అక్షయ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు సామద్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్ ఎం.డి ఇర్షద్,దారపోగు శివకృష్ణ ద్వారా పోగు శివ గద్వాల ఆంజనేయులు, బాలరాజు ,సందీప్, నరసింహ అబ్దుల్లా,ఎన్ ఎస్ యు ఐ వెంకటేష్,ఎంట్ల రవి,పాత కోట రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృ శ్రీ ప్రభంజనం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మంగళవారం రోజున మహాత్మా గాంధీ యునివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిదిలోని మాతృ శ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గుండు నిఖిత( బిఎస్సి, ఎంపి సీఎస్) 10/10 ఎస్జిపిఎ సాదించగా మరో 40 మంది విద్యార్థులు 9.0 కంటె ఎక్కువ ఎస్జీపిఎ సాదించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాదించెలా కృషి చేయాలని కొరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు పుష్ప గుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఆద్యాపక బృందం మరియు విద్యార్శిని , విద్యార్దులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఏసీపీ ఆఫీస్, సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఆకస్మిక తనిఖీ చేసిన.....

- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్
- నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ
- పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ

ప్రజా గొంతుక పెద్దపెల్లి :





పెద్దపల్లి ఏసీపీ ఆఫీస్, సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై, జిల్లా కేంద్రంతోపాటు గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడఅసాంఘీక శక్తుల నిర్మూలనకు పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెడతామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండెదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ప్రారంభిస్తామన్నారు. పెద్దపల్లిలో విజయవంతమైతే కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ కృష్ణ, ఎస్ఐ లు లక్ష్మణ్రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సూరుపల్లి హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరుపల్లి హైస్కూల్లో స్వయం స్వపరిపాలన దినోత్సవం పాఠశాల గెజిటెడ్ ,హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ , ఆధ్వర్యంలో జరిపారు, ఆర్జేడి గా గుగులోత్ శివ , డీఈవో గా బానోత్ అంజన్న , ఎంఈఓ గా భూక్యా వరుణ్ సందేశ్ , హెచ్ఎం గా ఆంగోత్ వంశీ , పిఈటీ లుగా బానోత్ ,ఆకాష్, మరియు గుగులోత్ ఉపేందర్ ,తెలుగు టీచర్ గా

సాయి ప్రియా ,హింది ఎం మణికంఠ, ఇంగ్లీష్ భూక్యా జగన్ ,మాథ్స్ బానోత్ స్వాతి, సైన్స్ టీచర్ గా రాజ శేఖర్ ,సాంఘిక శాస్త్రం ,మేడబోయిన ఉదయకిరణ్ , అటెండర్ గా కోయిలకొండ విష్ణు ,తదితరులు పాల్గొన్నారు

## కాస్లాబాద్ గ్రామంలో జ్యోతిర్లింగ మహా పడిపూజ



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

కాస్లాబాద్ గ్రామంలో జ్యోతిర్లింగ మహా పడిపూజ మరియు జ్యోతిరిముడి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం శరణుఘోషలతో మారుమ్రోగింది ఈసందర్భంగా గురుస్వామి కమ్మరి భూపాల చారి మాట్లాడుతూ... నిరంతరం శివనామ స్మరణ చేయడం వల్ల శివానుగ్రహం పొంది చివర్లో మోక్షానికి చేరుకుంటారని తెలిపారుకార్యక్రమంలో కాసులబాద్ మాజీ సర్పంచ్ గోపాల్,యాదయ్య నర్సింలు రామకృష్ణ, అంజి, హరీష్, బుగ్గయ్య సాయి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పైన అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక దినపత్రిక:

వనపర్తి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాల నిర్వహణ ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యతవారోత్సవాల-2024లో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఆదేశానుసారంతో వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది వారితో వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు, మొదటగా సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ట్రెండ్‌ల సైబర్ నేరాల గురించి వివరించారు,పెట్టుబడి మోసాలుఆన్‌లైన్ జాబ్ మోసం, లోన్ యాప్ మోసాలు, క్రెడిట్ మరియు డెబిట్ కార్డ్‌ల మోసాలు మరియు ఆధార్ బయోమెట్రిక్ మోసాల గురించి వివరించారు,తరువాత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శేఖర్ రెడీ మాట్లాడుతూ భారత రిజర్వ్ బ్యాంక్ ఆర్బిఐ 2016 నుండి ప్రతి సంవత్సరము ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఎఫ్ ఎల్ డబ్ల్యు ను పాటిస్తూ బాధ్యతయుతమైన ఆర్థిక ప్రవర్తనలో నిమగ్నం అవ్వడానికి మరియు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి ప్రజలకు ఆర్థిక విద్య సందేహాలు విస్తృతంగా ప్రచారం చేస్తుంది,ఈ సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల థీమ్ ను 2024 ఫిబ్రవరి 26 నుండి మార్చి ఒకటి వరకు ఆర్థికంగా స్మార్ట్ అవ్వండి సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ విద్యార్థుల కోసం బ్యాంకింగ్ ఎసెన్షియల్ మరియు డిజిటల్ మరియు సైబర్ హైజిన్ పై ప్రాధాన్యత ఇస్తూ ఇది నేషనల్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ యొక్క మొత్తం వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది,చిన్నప్పటినుండి క్రమశిక్షణ అలవర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవడమే విద్యార్థుల ముఖ్య లక్షణం,

ఇది గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుండి వినూత్న ఆలోచనలను కోరడం యువతలో ఆర్థిక



అక్షరాస్యతను ప్రచారం చేయడానికి సృజనాత్మక వ్యూహాలపై ఉద్దేశించబడింది బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తన మరియు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోండి అని యూనియన్ బ్యాంక్ మేనేజర్ విద్యార్థినిలకు వివరించారు,ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న

దాదాపు 130 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది, లీడ్ బ్యాంక్ అధికారులు, స్థానిక పోలీసు సిబ్బంది, సైబర్ యోధులు పాల్గొన్నారు

## కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



### -మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్ సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కేవీఆర్ ఫౌండేషన్ ద్వారా పలు సేవలు నిర్వహించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా నిరుపేద కుటుంబం పెర్కంపల్లి కీర్తన అనే అమ్మాయికి జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ నీతికి,నిజాయితీకి, నిస్వార్థానికి నిలువెత్తు రూపం. చేవెళ్ల ప్రజల హృదయాలను గెలిచిన జనం కోసం తపించే నేత జనం మెచ్చిన మంచితనం చేవెళ్ల ప్రజల ప్రజా గొంతుక అని కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్, బాలయ్య, బాలకృష్ణయ్య, రాములు, శ్రీనివాస్ ఉన్నారు.

## లలితా పబ్లిక్ హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం పోటీలు



ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరైన సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనుషులను చీకట్ల నుంచి వెలుగులోకి తీసుకుపోవడానికి సైన్స్ ఒక్కటే మంచి మార్గమని విజ్ఞాన శాస్త్రం మానవ మనుగడకు ఒక మంచి సాధనమని ఆయన అన్నారు. సైన్స్ డే ను సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ కు గుర్తుగా ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న, నిర్వహిస్తారని ఆయన తెలిపారు. సివి రామన్ పూర్తి పేరు చంద్రశేఖర్ వెంకటరమణ అని ఆయన ఒక గొప్ప భారతీయ భౌతిక శాస్త్రవేత్త అని, కాంతి పైన ప్రయోగాలు చేసి రామన్ ఎఫెక్ట్ కనుగొన్నాడని అందుకుగాను ఆయనకు నోబెల్ బహుమతి పొందాడని అంతేకాకుండా భారతరత్న లాంటి బిరుదులు ఆయనకు ఉన్నాయని గుర్తు చేశారు. అనంతరం ఆయన సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందు, లలిత,సుజాత, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్..............

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. గద్వాల జిల్లాలో పరీక్షల నిర్వహణకుగానూ జిల్లాలో14 కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొదటి సంవత్సరంలో 3,990మంది, రెండవ సంవత్సరం 4,575మంది విద్యార్థులు మొత్తం 8,567మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయమే ఉండడం, నిమిషం దాటితే పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేకపోవడంతో విద్యార్థులు ఆగమేఘాల మీద బయలుదేరి కేంద్రాలకు చేరుకున్నారు. అలాగే కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కేంద్రాలకు చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక గురుకుల కళాశాల విద్యార్థుల కోసం ఆయా కళాశాలల సంబంధిత అధికారులు పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి కేంద్రాలకు తరలించారు. మొదటిరోజు జరిగిన పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు హాజరుకాగా, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10,116/ రూపాయలు ఆర్థిక సాయం

కల్వకుర్తి ఫిబ్రవరి 28 (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)



కడ్తాల్ మండలంలోని సరికొండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్నా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10, 116/ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ సరికొండ గ్రామపంచాయతీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు రానున్న తరాలకు జ్యోతిరావు పూలే ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జంగయ్య యాదయ్య దర్గయ్య శ్రీను మహేందర్ శ్రీశైలం వేణు శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే విజయరమణారావు ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రెండు హామీలను నెరవేర్చగా ఫిబ్రవరి 27 తేదీన ఇచ్చిన హామీ మేరకు మరొక రెండు హామీలైన గృహ జ్యోతి పథకం తో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ హామీలను ప్రారంభించినందుకు సీఎం, శాసనసభ్యులకు తెలిపి చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.నాయకులు బండారి శ్రీనివాస్,తుమ్మ సదానందం, గోపగాని గణేష్ ,కంకణాల సాయి రెడ్డి,అంబాల రాజు, పరుపాటి శివాజీ రెడ్డి,బండారి వర్షిత్,వినయ్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణంలోని ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు బుధవారం జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో,జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 47మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ పాడ్స్,జామెంట్రీ బాక్స్,పాకెట్ పౌచ్ లను అందించారు.ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున మాట్లాడుతూ చదువే ఆయుధం అనే లక్ష్యంగా అందరూ చదవాలి.ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జనగామ శాసనసభ్యులు రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ తను అందించిన ఈ ఎగ్జామ్స్ సామాగ్రి ప్రతిఫలంగా ప్రతి విద్యార్థి 10/10 జి.పి.ఏ సాధించాలని రాష్ట్రంలోనే మన జిల్లా పదో తరగతి రిజల్ట్స్ లో ముందంజలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి,13వ వార్డ్ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు,ఎంఈఓ రాజేందర్,బీఅర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు,బీఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్,అంజద్ పాషా,బోట్ల శంకర్,రాజ్‌కుమార్ ఆర్ (మీడియా ఇంచార్జి),పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పీవీ కి భారతరత్న రావడం జిల్లాకు గర్వకారణం.



ప్రజా గొంతుక కరీంనగర్ జిల్లా :

స్థానిక సిద్ధార్థ హై స్కూల్, కృష్ణానగర్ (బొమ్మకల్) లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా సర్వోదయ నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో బుధవారం పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,, పి వి బహుభాషా వేత్తగా స్థితప్రజ్ఞత కలవాడని కొనియాడారు. గంజి స్వరాజ్ బాబు, జగదీష్ చంద్రరావు, కె వి సంతోష్ బాబు, కుసుంబ కృష్ణారావు, సామ నారాయణ మాట్లాడుతూ,, పివి మన కరీంనగర్ జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వించదగిన విషయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి వెంకటేశం, తొడుపునూరి దశరథం, సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, ఎం సత్యనారాయణ, లక్ష్మణ్ రావు, కొత్త ప్రకాశ్, అజయ్ చక్రవర్తి లతో పాటు స్కూలు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం, బిజ్వారం గ్రామంలో బుధవారం వైఎస్ఆర్ సర్కిల్లో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చి వంద రోజులు కాకముందే ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా మంగళవారం రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. రాబోయే రెండు నెలల్లో మరో రెండు పథకాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి...





మనోహరాబాద్ 28ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని వాటి సాధనకై శ్రమించాలని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి అన్నారు.బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు హైడ్రాలిక్ బ్రిడ్జ్,డీజే లైటింగ్,హైడ్రాలిక్ లిఫ్ట్,వాల్కనో,నీటిని పరిశుభ్రం చేయడం,హ్యూమన్ బాడీ పార్ట్స్,క్రేన్,వాక్యూమ్ క్లీనర్,జనతా ఫ్రిడ్జ్,ఆర్టిఫిషియల్ రెయిన్బో,వర్షపు నీటి సంరక్షణ,యాసిడ్ రైన్ వాటర్, డ్రిప్ ఇరిగేషన్,చంద్రయాన్,అర్బెర్యం,ఆవర్తన పట్టిక,బాటల్ రాకెట్,కూరగాయలతో నరాల సిస్టం,నరాలు కనిపెట్టే మిషన్,ఆటోమేటిక్ ఫ్యాన్ లైట్,ప్రొజెక్టర్ పెన్సిల్ తో వాటర్ వేడి చేయడం,మెటల్ డిటెక్టర్ వంటివి సుమారు 125 ఎగ్జిబిట్స్ ను తయారు చేసారు.అలాగే వక్తృత్వ పోటీలు,ఉపన్యాసం పోటీలు కూడా నిర్వహించారు.విద్యార్థులు నేలపై సివి రామన్ ఫోటోలను చిత్రీకరించారు.విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగ నమూనాలను ఆసక్తిగా గమనించి,వాటిని రూపొందించిన విధానాన్ని అలాగే వాటి పనితీరులను గూర్చి వీక్షించిన విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రదానోపాద్యాయులు విజ్ఞాన శాస్త్రానికి సీవీ రామన్ చేసిన సేవలను గుర్తుచేశారు.విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అద్భుతమైన ప్రాజెక్టు లను రూపొందించారని,విద్యార్థులను చూస్తూ ఉంటే బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని అన్నారు.విద్యార్థులు చిన్నతనం నుండే ఇలాంటి కొత్త కొత్త ఆలోచనలు చేయడం, చాలా బాగుందని అన్నారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మా క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ రిజిస్టర్ నెంబర్ వాడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్

ప్రజాగొంతుక న్యూస్/ ఫిబ్రవరి 28/మంచిర్యాల జిల్లా :-

మందమర్రి మండలం:-రామకృష్ణాపూర్ పట్టణంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259 ఆఫ్ 19 రిజిస్టర్ నెంబర్లో పేర్లు లేని వాళ్లు అలాగే ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కూడా లేని విలేకరులు వాళ్ల యొక్క ప్రెస్ క్లబ్ ను వాడుకుంటే చర్యలు తీసుకుంటామని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ తెలిపారు.రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్టులతో కలిసి ఆయన మాట్లాడుతూ 2019లో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేపించినట్లు పేర్కొన్నారు. మా యొక్క ప్రెస్ క్లబ్లో ని రిజిస్టర్ చేసిన నెంబర్ లో పేర్లు ఉన్న వాళ్ళు మాత్రమే ప్రెస్ క్లబ్ లో బాధ్యులుగా ఉంటారని అలాగే ప్రెస్ క్లబ్ సభ్యత్వం తీసుకున్న వాళ్లకు మాత్రమే ప్రెస్ క్లబ్ కమిటీ హెూదాలు ఉంటాయని తెలిపారు. మా యొక్క ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం లేని వాళ్లు ఇంకా రిజిస్ట్రేషన్ నెంబర్ లో పేర్లు లేని వాళ్ళకి క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకునే అర్హత అసలు లేదని పేర్కొన్నారు. దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు ఉన్నాయని గతంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని లావాదేవీలు పొందినట్లు ఇప్పుడు కూడా అదే మాదిరిగా క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని వస్తే ఎవరు నమ్మవద్దని తెలిపారు. క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని తిరిగే వాళ్లకు కొత్త కమిటీ వేసుకొని ప్రగల్బాలు పలికే వాళ్లకు క్యాతనపల్లి 259 ఆఫ్ 19 ప్రెస్ క్లబ్ కు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. దాని విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు తగిన చర్యలు తీసుకుంటామని అయితే బహిరంగ



విచారణ కూడా సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్ ట్రెజరర్ పరిగిపండ్ల రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ రామిడి సాయిసృజన్, జాయింట్ సెక్రెటరీ పోలుదాసరి శ్రీనివాస్, సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

ప్రజా గొంతుక గద్వాల టౌన్....................



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆల్ ది బెస్ట్ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా, ఏకగ్రతతో పరీక్షలను రాసి గద్వాల ప్రాంతానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ, జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర పరీక్షలు రాస్తున్న ప్రతి ఒక్క విద్యార్థికి మరొకసారిఆల్ ది బెస్ట్ చెప్పారు.

## ఢిల్లీలో ఆందోళన చేస్తున్నరైతు సంఘాలకు మద్దతుగా...



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం ఎమ్మార్వోకి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వినతి పత్రం సమర్పించి దేశానికి అన్నం పెట్టే రైతు బిడ్డలం స్వామినాథన్ కమిషన్ సర్వే ప్రకారం రైతులు వాడే రసాయన ఎరువులకు విపరీతమైన ధరలు పెరగడం వలన రైతుకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలై ఎంతోమంది ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పది రోజుల నుండి ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతు సంఘాలకు మద్దతుగా బుధవారం పెద్దపల్లి జిల్లా శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు రావు కృషితోడ్పి రైతులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సెల్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ర్యాలీకి మద్దతుగా బుధవారం ఎమ్మార్వోకి కేంద్ర ప్రభుత్వం రైతు పండించే పంట ఆరు నెలలు కష్టపడి రాత్రింబగళ్లు పనిచేస్తే రైతుకు గిట్టుబాటు ధర రావడంలేదని ఎమ్మార్వో ద్వారా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కొప్పుల సత్యం గడ్డం గణేష్ కొప్పుల నాగార్జున కోషాన సదానందం పోలంపల్లి రాంరెడ్డి మధ్యల నాగయ్య కొప్పుల సురేష్ ఆరెల్లి కుమార్ కొప్పుల రాజయ్య తొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ వసంత చారి



సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం కొండూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మొక్కురోజు వసంత చారి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి స్థూపానికి సిపిఎం పార్టీ నాయకులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మర్రిగూడెం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మొక్కురోజు వసంత చారి ఎర్రజెండాను భుజాన వేసుకొని ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల సమస్యల కోసం, బతికినంత వరకు పేదల కోసం పోరాటం చేసినటువంటి వ్యక్తి కామ్రేడ్ వసంత చారి అని, వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతామని, పేదల కోసం ప్రతినిత్యం వారి సమస్యలపై అహర్నిశలు పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ వసంత చారి అని, కమ్యూనిస్టు నిరంబరుడు మంచికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి ఏ ఎర్రజెండా కోసం అయితే పని చేసిండు మనమంతా ఆయన ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అతని సతీమణి మొకరోజు బుచ్చమ్మ,సిపిఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మై ల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, సిపిఎం పార్టీ మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, చెల్లం ముత్యాలు, ఆయిల్ కృష్ణయ్య, నామ సైదులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## స్కెన్స్ డే ను ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిదిలోని స్థానిక మాతృ శ్రీ డిగ్రీ కళాశాలలో నోబెల్ పురస్కార గ్రహీత సివి రామన్ ను గుర్తు చేసుకుంటు స్కెన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్దులు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని కొరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి ఆద్యాపక బృందం విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా... మారేపల్లి తిరుపతి



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం గుంపుల గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎం ఎస్ పి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఓదెల మండల ఇన్చార్జ్ దాసరి కిషన్ ఆధ్వర్యంలో నియమించడం జరిగినది గ్రామ శాఖ అధ్యక్షులుగా మారేపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి అంబాల రమేష్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి రామస్వామి కార్యదర్శి తిప్పారపు రవి కోశాధికారి ఆరేపల్లి రాజు ప్రచార కార్యదర్శి ఆరేపల్లి కొమురయ్య మరియు సభ్యులుగా ఆరెపల్లి సదయ్య ఆరెపల్లి సంపత్ తిప్పారపు రమేష్ తిప్పారపు సంపత్ ఆరెపల్లి తిరుపతి ఆరెపల్లి సారయ్య ఆరేపల్లి కిట్టు తిప్పారపు శ్రీను ఆరెపల్లి అశోక్ తిప్పారపు రాజయ్య వడ్డేపల్లి రమేష్ అంబాల రాజకుమార్ ఆరెపల్లి రమేష్ లను నియమించడం జరిగింది

## సిపిఐయంయల్ మాస్ లైన్ జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక ఫిబ్రవరి 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వరావుపేట మండలంలో మార్చి ముడు నాలుగు అయిదు తేదీలలో సిపిఐయంయల్ మాస్ లైన్ జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయలని.కోరుతూ అశ్వరావుపేట మండల లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటి ఆద్యర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో సిపిఐ మిల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పార్టీ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ ర్యాలీ వినాయకపురం నుండి ఊట్లపల్లి మీదగా అశ్వరావుపేట సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య అధ్యక్షత న సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.భారత దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తుందని.ఈ నేపథ్యంలో దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు.మార్చి మాడు న జరుగు భారీ బహిరంగ సభను ప్రదర్శనను వేలాది మందిగా విప్లవ అభిమానులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కమిటీ సభ్యుడు ధర్మల శ్రీరాములు,పార్టీ మండల కమిటీ సభ్యుడు కారం మల్లేష్ కుంజా అర్జున్ బాడిస లక్ష్మణరావు మడకం రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంస్థ ఆద్వర్యంలో లేబర్ కార్డు ఉన్న కార్మికులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బంగారుగడ్డ రోడ్డులోని షాది ఖానా లో సి ఎస్ సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ ,కాలేయం సంబంధిత పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా మందులు పంపిణీ చేసారు.227 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.సి ఎస్ సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఇతర రంగాల కార్మికులకు సైతం వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అస్లాం,వైద్య సిబ్బంది గణేశ్,దివ్య,వెంకటేష్, లావ్యణ,చామంతి,సతీశ్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కుర్చీ దక్కేదెవరికో

- చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ సమాజిక వర్గానికి కేటాయించడంతో నెలకొన్న ఉత్కంఠ
- చైర్మన్ పదవికై పాకులాడుతున్న చెన్నూరు కాంగ్రెస్ మండల నాయకులు
- పార్టీ కోసం కృషి చేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలంటూ ఎమ్మెల్యేకి కార్యకర్తల రిక్వెస్టులు




ప్రజాగొంతుక: ఫిబ్రవరి 28: చెన్నూరు

చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ సమాజిక వర్గానికి కేటాయించడంతో మండల స్థాయి బీసీ నాయకుల్లో తీవ్ర పోటీ నెలకొంది. ఒకరు గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న మండలాధ్యక్షుడు ముత్యాల బాపాగౌడ్ కాగా మరొకరు మాజీ మండలధ్యక్షుడు గజ్జెల అంకాగౌడ్ పేర్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఇప్పటికే వారి క్యాడర్లుతో కలసి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్చీ తనకే దక్కేలా చూడాలని ఒకకరికొకరు పోటీ పడుతూ, పలువురు బడా నేతలతో సైతం మంథనాలు జరుపుతున్నట్లు స్థానికంగా చర్చనీయంశంగా మారింది. మాజీ మండలాధ్యక్షుడు గజ్జల అంకాగౌడ్ పలు పార్టీ కార్యకలాపాల్లో అనవర జోక్యం చేసుకొని మండలాధ్యక్ష పదవి కోల్పోగా, అప్పట్లో పార్టీలో తీవ్ర కలకలం రేకెత్తించింది. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మండల పార్టీ పగ్గాలు ముత్యాల బాపాగౌడ్ చేతికి అందించగా, మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో సమన్వయం పాటిస్తూ, అసెంబ్లీ ఎన్నికలలో సైతం వివేక్ గెలుపుకై కృషి చేసి ఎమ్మెల్యే గడ్డం వివేక్ మన్ననలు పొందారు. మండల భాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే చల్లా చెదురైన పార్టీ కార్యకర్తలను ఏకం చేసి అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ బెదిరింపులకు లొంగకుండా అడుగడునా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారని కార్యకర్తలు చర్చిస్తూ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గజ్జల అంకాగౌడ్ కు కాకుండా పార్టీ కోసం కృషి చేసిన ముత్యాల బాపాగౌడ్ కే ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీకి ఇద్దరు వ్యక్తులు కీలకమే అయినప్పటికీ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఎవరి వైపు మొగ్గు చూపుతారో అని స్థానికుల్లోనూ, కార్యకర్తల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంటోంటుంది. మార్కెట్ కుర్చీ దక్కెదెవరికో చూడాలి మరి.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి...



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- భూపతిపూర్ కేజీబీవీ తనిఖీ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. కేజిబివి పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల సన్నదతపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల జీవిత ఆశయాలు, కుటుంబ నేపథ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు రూపోందించిన ఎగ్జిబిట్లను కలెక్టర్ పరిశీలించారు. సైయిన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించి ఒక్కో ప్రదర్శన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ కలెక్టర్ వారి అవగాహనను పరిశీలించారు.విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తరగతి గదులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని, విద్యార్థి దశ నుంచి ప్రతి అంశంపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పకడ్బందీగా సన్నద్ధం కావాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి ఫలితాలను సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయత అలవర్చేలా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధన చేయాలని, విద్యార్థులు ప్రతి విషయంపై ప్రశ్నలు లేవనెత్తి, రోజుకో కొత్త అంశాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని వారికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఎం. స్వరూప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గొంతుక
గురువారం 29 ఫిబ్రవరి 2024

# మేడారం జాతరలో తిరుగువారం మొక్కులు చెల్లించినా మంత్రి సీతక్క





ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: బుధవారం శ్రీ మేడారం సమ్మక్క సారమ్మ మహా జాతర తిరుగుబారం పండుగ అంగరంగ వైభవంగా గిరిజన పూజారులు గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ నిర్వహించారు. జాతర ముగిసిన అనంతరం మొదటగా వచ్చే బుధవారం రోజున తిరుగు వారం పండుగ నిర్వహిస్తారు.

పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారం మహా జాతర తిరుగువారం మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా జాతర ముగిసిన అనంతరం కూడా మేడారం జాతరకు భక్తులు తమ భక్తులను చెల్లించు కుంటున్నారని రెండు లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని తిరుగు వారం పండుగతో మేడారం మహా జాతర సమాప్తం అవుతుందని అనంతరం మేడారం మహా జాతరకు సంబంధించిన చిన్న జాతరలు మొదలవుతాయని తెలిపారు. మేడారంలో నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి సిరి శెట్టి సంకిర్త్ ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డి.ఎస్.పి రవీందర్, డి ఎల్ పి ఓ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# 94.44 శాతం విద్యార్థులు మొదటి రోజు ఇంటర్ పరీక్షలకు హాజరు...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఇంటర్ పరీక్షల మొదటి రోజు పెద్దపెల్లి జిల్లాలో 94.44 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.

జిల్లాలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ, అరబిక్ , హిందీ, సంస్కృతం మొదలగు పరీక్షలు జరిగాయని, జనరల్, వొకేషనల్ కలిపి 5636 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 5323 మంది హాజరయ్యారని, జనరల్ అభ్యర్థులు 4464 మందికి గాను 4253 మంది హాజరు కాగా, 211 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1172 మందికి గాను 1070 మంది హాజరు కాగా 102 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఈ రోజు 94.44 శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , ప్రశాంతంగా పరీక్ష జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పెద్దపల్లి మున్సిపాలిటీలో ఉన్న ఐదు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని కల్పన తనిఖీ చేసి ఇంటర్ పరీక్షలు జరిగే తీరును పరిశీలించారు. ఈ పర్యటనలో



జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాటి రాజయ్య కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ కేంద్రంలోని కాంప్లెక్స్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి రాజయ్య (85) మరణించడం జరిగింది. వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకులఇంద్రసేనారెడ్డి,బోయదేవేందర్,సుర్వి నరసింహాగౌడ్,ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ,కౌన్సిలర్ కొయ్యడ సైదులు,అంతటి బాలరాజు, మొగుదాల రమేశ్,సందగల్ల సతీష్,ఆవుల ఏసు,ఏజాస్,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడ్డపై సబితా ఇంద్రరెడ్డికి ఎదురు దెబ్బ



మహేశ్వరం మండలం ఎంపీపీ నీ కైవసం చేసుకున్న బిజెపి
రానున్న రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో ఎగిరేది కాషాయ జండాని
అందెల శ్రీరాములు

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//ఫిబ్రవరి28

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అవిశ్వాస తీర్మానంలో బిఆర్ఎస్ పై భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుండే వెంకటేష్ ఘన విజయం సాధించారు. కుండే వెంకటేష్ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బిజెపి పార్టీ తరఫున సర్పంచిగా మరియు ప్రస్తుత ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందేలా శ్రీరాములు నూతనంగా ఎన్నికైన ఎంపీపీ కుండే వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రథసారథి బొక్క నరసింహారెడ్డి,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,జిల్లా మోర్చా అధ్యక్షులు యాదీష్,జిల్లా కార్యదర్శి యాదయ్య,ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...







- అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, ప్రత్యేక అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ రామగుండంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల స్కూళ్లను పర్యటించి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధమైనందుకు వారికి కల్పిస్తున్న వసతులు, విద్యార్థుల చదువు తదితర అంశాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలలో వంద శాతం రిజల్ట్స్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సాధించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులకు, సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.

విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు వంటగది, స్టాక్ రూమ్, ఆహార పదార్థాలను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు, వార్డెన్ లకు సూచించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఉర్దూ గ్రేడ్ టు ఆఫీసర్/ సూపరింటెండెంట్ ఫర్హానాజ్, సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకే షీ టీమ్



- వెంకటేశ్వర రావు, ఎస్సై చెన్నూరు

ప్రజాగొంతుక: ఫిబ్రవరి 28: చెన్నూరు

మహిళల రక్షణ, భద్రతే షీ టీం కర్తవ్యం అని చెన్నూరు ఎస్సై వెంకటేశ్వరరావ్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. ఆకతాయిల నుండి విద్యార్థినిలకు, మహిళకు ఎలాంటి ఇబ్బంది కలిగినా, ఆన్లైన్ వేదింపులకు పాల్పడినా, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా 6303923700 నెంబరుకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని, పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున ఎలాంటి అపోహలు లేకుండా సమాచారం అందించాలని వెంకటేశ్వర రావు విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఎర్రయ్య, షీ టీమ్ కానిస్టేబుల్స్ జి. సతీష్, శ్రావన్ కుమార్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంఈవో రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా మందు(లిక్కర్) అమ్మితే కఠిన చర్యలు తప్పవు



కిరాణా షాపులో 60 బాటిల్స్ స్వాధీనం
కుల్కచర్ల ఎస్ఐ.అన్వేష్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో బుధవారం నమ్మదగిన సమాచారం మేరకు బరిషెట్టీ గోపాల్ తండ్రి ఎల్లయ్య, వయస్సు:55 సం"రాలు. తన యొక్క కిరాణా దుకాణం నందు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మందు/లిక్కర్ దొంగతనంగా విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక నేతల ద్వారా తెలుకున్న ఎస్ఐ.అన్వేష్ రెడ్డివెంటనే తన సిబ్బందితో కలిసి కిరాణా షాపులో సోదా నిర్వహించారు. అక్కడ మందు లిక్కర్ దందా ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేస్తున్నారు. అందులో భాగంగా కింగ్ ఫిషర్ బీర్లు 12, డెక్కన్ బ్లూ కోటర్స్ 48 సీసాలు దొరకినవి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని కిరాణా షాపు యజమాని గోపాల్ పైన కేసు నమేదు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వంకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఎవ్వరైనా బెల్టు షాపులు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మినీ మేడారం జాతర నేడు మొక్కులు చెల్లింపు



**ప్రజా గొంతుక ఫిబ్రవరి 28 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**

ములకలపల్లి మండలంలో ని ముకమామిడి పంచాయితీ గుట్టగూడెం గ్రామంలో నేడు సమ్మక్క సారక్క అమ్మవార్లకు ముక్కులు చెల్లింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది. గత 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్న వనదేవతలైన సమ్మక్క సారలమ్మ దేవాలయం లో గత రెండు రోజులు నుండి మంగళవారం బుధవారం రోజులలో జరిగిన జాతర కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. నేడు మంగళ తోరణం,గ్రామదేవతల పూజ,సార్లమ్మతల్లి గద్దే పూజ,జల బిందెల సేవ,పుట్ట బంగారం,సారలమ్మను గద్దెకు తెచ్చుట,అమ్మవారికి ఉయ్యాల సేవ, కొలబియ్యం కార్యక్రమాలు ఉండగా,చివరి రోజైన రేపు సమ్మక్క తల్లి గద్దె పూజ,ఎదుర్కొల్లు,సమ్మక్క తల్లి తీసుకురావడం,అమ్మవార్లకు బోనాలు,మొక్కులు చెల్లించడం,సమ్మక్క సారలమ్మ అమ్మవారి ని ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయి. నాడు మొక్కుల చెల్లింపు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు అని అలయకమిటి సభ్యులు తెలియజేయడం జరిగింది.

## పేకాట స్థావరం పై దాడి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

చిన్న బండి రేవు గ్రామ శివారులో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పక్కా సమాచారం తో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయగా, పోలీసులను చూసి పేకాట ఆడుతున్న కొంతమంది పారిపోగా, నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో పట్టుబడ్డ వారి నుండి 32వేల 30 రూపాయల నగదు, మూడు మోటార్ సైకిల్స్, పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమవ్వగా 282 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 305 మంది విద్యార్థులకు గాను 23 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు మండల తహసిల్దార్, ఎస్ఐ కేశవ్, మండల రెవెన్యూ ఆఫీస్ నుండి అసిస్టెంట్ నరసింహారావు సిట్టింగ్ స్క్వాడ్స్ గా వ్యవహరించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై కేశవ్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గత పదేండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కేవీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు**

**పేద విద్యార్థి బ్యాగరి చందన కు ఆర్థిక సాయం**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

చౌడాపూర్ మండలం కేంద్రంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.పుట్టినరోజు సందర్భంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థి బ్యాగరి చందన కు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ

850o గ్రామాలలో 850o పేద పిల్లలకు

500o హైస్కూల్స్ లో ఉన్న 500o టెన్త్ టాపర్స్ కు

1300o స్టూడెంట్స్ కి ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్స్

3000%ఎ%o ప్రతీ బర్త్ డే కి ఇచ్చే ఆర్థిక సహాయం

నీతికి, నిజాయితీకి, నిస్వార్థానికి నిలువెత్తు రూపం. చేవెళ్ల ప్రజల హృదయాలను గెలిచిన జనం కోసం తపించే నేత జనం మెచ్చిన మంచితనం చేవెళ్ల ప్రజల గొంతుక ఐనా కొండా విశ్వేశ్వర్ రెడ్డి .

వందలాది కుటుంబాలలో ఆనందం నింపి, వేలాది పిల్లల



చిరునవ్వుకు కారణమైన చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కీ ఈ సందర్భంగా మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు.నాయకత్వాన్ని బలపరుద్దాం అని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బందయ్య,కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకటరెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, కులక్చర్ల మండల పార్టీ అధ్యక్షులు గాదే మైపాల్,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, యువమోర్చా మండల అధ్యక్షులు శరత్.,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, సీనియర్ నాయకులు జనార్ధన్, కాటన్ పల్లి మైపాల్,కె ఎం ఆర్ ఫౌండేషన్ పరిగి ఇన్చార్జి రామచంద్రయ్య,లింగం తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ మైసమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం అందోల్ మైసమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఎమ్మెల్యే కు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్ర పటాన్ని అందజేసిన ఆలయ అర్చకులు ఎమ్మెల్యే తో పాటు చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందొల్ మైసమ్మ అమ్మవారి దర్శనం చేసుకున్నారు.



# బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**-ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్**

**ప్రజా గొంతుక /జనగామ/ బచ్చన్నపేట మండలం**

అసెంబ్లీ ఎన్నికల్లో తనదైన ముద్ర వేసిన రాహుల్ గాంధీ నాయకత్వంలో లోక్ సభ ఎన్నికల్లో మరోసారి తన సత్తా చాటే ఎందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుందని ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సాధారణ ప్రజల ప్రగతిని ఎజెండాగా చేసుకుని పని చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నాడు నెహ్రూ చూపిన మార్గంలో ఇందిరాగాంధీ పయనించారని ఆ తర్వాత రాజీవ్ గాంధీ సంస్కరణలతో దేశాన్ని మరో మెట్టు ఎక్కించిన పీవీ నరసింహారావు ఈ దేశంలో గరీబుల జీవితాలను మార్చేందుకు ఎన్నో పథకాలను తీసుకువచ్చి అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతమని అన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకించిన భారతీయ జనతా పార్టీ బీసీల గురించి వారి జీవిత అవసరాల గురించి పట్టించుకోలేదని బీసీలకు తమతో సమానంగా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారు ప్రయత్నించలేదు కానీ కాంగ్రెస్ స్థానిక నాయకత్వం నాటి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉద్యోగ పారిశ్రామిక రంగాల నుండి చట్టసభలలోకి సభ్యులను పంపే విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీకి నాటి నుండి నేటి వరకు సాటి పోటీ లేనేలేదు అనేది చారిత్రక వాస్తవం అని అన్నారు.2024 లోక్ సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కుల గణన చేయాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని దీని గురించి ఎప్పటినుంచో మాట్లాడుతూ ఉందని ఏ కులం వారు ఎంతమందో తెలిస్తే వారికి ప్రభుత్వ పరంగా ఏ ఏ సౌకర్యాలు మినహాయింపులు ఇవ్వాలో తెలుస్తుందని అందుకే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా మొన్నటి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా కుల గణన విజయాన్ని రాహుల్ గాంధీ బాహాటంగా చెప్పారని అయితే కుల గణన బీసీలకు మేలు జరిగేలా అత్యంత కీలక అంశాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని కుల గణన వద్దని సుప్రీంకోర్టుకు పిటిషన్ కూడా ఇచ్చిందని ఈ దేశంలో కుల గణన చేయడం వలన అత్యంత వెనుకబడిన కులాలతో పాటు ప్రజలందరి మధ్య మరింత సోదర భావం పెంచేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అంతేకాదు చట్టసభలకు బీసీలను పంపే విషయంలో కాంగ్రెస్ పార్టీ అందరికంటే

ముందుందని తమిళనాడు నుండి జమ్మూ కాశ్మీర్ వరకు అన్ని కులాల ప్రజలను సమున్నత దృష్టితో చూస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఎస్సీ ఎస్టీ ఓబీసీలను ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. 1950లోనే కాంగ్రెస్ పార్టీ మధ్య భారత్ నుండి తొలిసారిగా జైపాల్ సింగ్ అనే ఆదివాసీ నాయకుడిని కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గంలోకి తీసుకుందని భూ సంస్కరణల ద్వారా పేదలకు భూములు దక్కేలా చేసిందని బ్యాంకుల జాతీయకరణ ద్వారా బ్యాంకుల సేవలు అత్యంత పేదలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు చెంతకు చేర్చిందని ఆర్థికంగా



సామాజికంగా రాజకీయంగా వారికి అవకాశాలు ఇస్తూ వస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో తమదైన ముద్ర వేసిన రాహుల్ గాంధీ నాయకత్వంలో లోక్ సభ ఎన్నికలలో మరోసారి తన సత్తా సాటేందుకు సిద్ధమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు అను 14 స్థానాలు గెలుచుకునే విధంగా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అందులో భాగంగానే బీసీలకే ఈసారి ఎక్కువ లోక్ సభ స్థానాలు కేటాయించే ఆలోచనలు పార్టీలో ఉన్నాయని ప్రభుత్వపరంగా పార్టీ పరంగా కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యున్నతికే పెద్దపీట వేస్తుందని ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలంలోని ఆళ్ళ పాడు మోటమర్రి చిరునోము ల బోనకల్లు పాఠశాల నందు భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు స్కేల్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ విద్యార్థులకు వీటిని అందజేశారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు. బోనకల్ చిరునోముల బ్రాహ్మణపల్లి ఆళ్లపాడు మోటమర్రి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు. సేవ సేవా ఫౌండేషన్ సభ్యులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు రాజేంద్రప్రసాద్ భాగం నాగేశ్వరరావు గండ మాల రాయప్ప పారా వెంకట మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దీప్తి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించిన సైన్స్ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ ను జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము.అందులో భాగంగా బుధవారం నాడు చౌటుప్పల్ లో ఉన్నటువంటి దీప్తి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ మరియు డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ శరణ్యరెడ్డి మాట్లాడుతూ పిల్లలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో దీప్తి హై స్కూల్ యాజమాన్యం ఎప్పుడు ముందడుగులో ఉంటుందని అన్నారు. ఈ ప్రోగ్రాంలో స్కూల్ చైర్మన్ మరియు డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం మరియు స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అక్షిత,స్ఫూర్తి, వర్షిత,తనుశ్రీ, సంయుక్త, అనూష,సిందు,పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న చిమ్ముల నరేందర్ రెడ్డి



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా నియామక పత్రని జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దేశమంత్ రెడ్డి చేతుల మీదుగా చిమ్ముల నరేందర్ రెడ్డి అందుకున్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్షుడుగా నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దేశమంత్ రెడ్డికి, పార్టీ నాయకుల ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలుఅన్నారు.మండలంలో రానున్న రోజుల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేశారు.

## పార్టీలు మారే వారిని ప్రజలు నమ్మరు

**బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి**

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



రాజకీయా లబ్ది స్వార్థం కోసం పార్టీలు మారుతున్నారని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త టిఆర్ఎస్ పార్టీ నమ్ముకుని ఉన్నారు కానీ పార్టీలు మారలేదని అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్త పార్టీ మారరని బయట పార్టీలను వచ్చిన వారు మాత్రమే వారి రాజకీయ స్వార్థం కోసం పార్టీలు మారుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి మారడం వాళ్ళ రాజకీయ స్వార్థానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థాల కోసం పార్టీలు మారే వాళ్లను ప్రజలు గమనిస్తున్నారని వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అని అన్నారు.

## కేశిరెడ్డిపల్లి లో టైలర్స్ డే శుభాకాంక్షల వేడుక



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

టైలర్స్ డే సందర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప గుడి దగ్గర టైలర్స్ అందరూ టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జనగామ బచ్చన్నపేట చేర్యాల నర్మేట మద్దూర్ మండలాలకు వెళ్లి కలిసి శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు. కనకయ్య రాజయ్య ఎల్లయ్య బీరయ్య గాలి రాజు మల్లయ్య నర్సింగ్ అభయ సుధాకర్ కృష్ణ పాల్గొన్నారు.

## అలంపూర్ ఆలయాలను సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

.. ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ లోని ఆలయాలను దేవాదాయ శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్ సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో దేవాలయ నిర్వాహకులు, పూజారులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో పూజల అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయానికి వెళ్లి శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా దంతలపెల్లి రవి

పెద్దవంగర ఫిబ్రవరి 28(ప్రజా గొంతుక )



హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం కమిటీ ఎన్నిక జరిగినది.అందులో భాగంగా వద్దే కొత్తపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పత్రాన్ని అందజేయడం జరిగినది. కావున దంతాలపల్లి రవి కి వద్దే కొత్త పెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా దంతలపెల్లి రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.